ప్రజాశక్తి
బుధవారం 25 జనవరి 2023



ఓటే వజ్రాయుధం...

- జిల్లాలో 19.40 లక్షల మంది ఓటర్లు
- నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకుంటారు. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అధికారం కట్టబెడతారు. నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరు. తన ఓటు హక్కుతో శాసించగల శక్తి ఓటరుకు ఉంది. పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటు హక్కు ఓ వజ్రాయుధం. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించింది. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు గాను ఏటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది..

భారత దేశంలో జనవరి 25కు ఒక ప్రత్యేకత ఉంది. ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దేశంలో ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. భారత ఎన్నికల సంఘం 1950లోనే ఏర్పడింది. కానీ 2011 నుంచే ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం దేశంలో ఎలక్షన్ కమిషన్ ఉండాలి. ఎన్నికల సంఘంలోని సభ్యులను భారత రాష్ట్రపతి నియమిస్తారు. యువత రాజకీయ కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యేలా చూడాలనేది జాతీయ ఓటర్ల దినోత్సవం లక్ష్యం. ఇందుకు ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి, వారిపేరుతో ఓటు నమోదు చేయాలి. జనవరి 25న కొత్త ఓటర్లకు ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డును అందజేస్తారు.



వివిధ దరఖాస్తులకు పత్రాలు ఇలా..

కొత్త ఓటు నమోదుతో పాటు సరవణలకు ఎన్నికల సంఘం అవకాశం ఇస్తుంది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌ఒల నుంచి దరఖాస్తులు తీసుకోవచ్చు. లేదా అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫారం-6 : కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునే వారు ఫారం-6 తీసుకోవాలి. ఫారాన్ని నింపి రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు లేదా నివాస చిరునామా ధ్రువపత్రాలను బీఎల్వోలకు అందించాలి.

ఫారం-7 : ఓటరు జాబితాలో పేర్ల తొలిగింపునకు ఫారం-7 పూర్తి చేయాలి. బీఎల్వోలు సమగ్ర విచారణ తర్వాత పేర్లు తొలిగిస్తారు.

ఫారం-8 : పేరు, పుట్టిన తేదీల్లో తప్పులు ఉంటే సవరించేందుకు ఫారం-8 నింపాలి. సవరించాల్సిన పేరుకు సంబంధించిన డిక్లరేషన్, పదో తరగతి మెమో, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఏదో ఒక గుర్తింపుకార్డు జత చేయాలి.

ఫారం-8ఏ : ఓటరు చిరునామా సవరణకు ఫారం-8ఏ నింపాలి.

ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటు హక్కు కీలకం

ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటు హక్కు ఎంతో కీలకం. 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి. ఓటర్లు తమకు ఉన్న ఓటు హక్కుపై అవగాహన పెంచుకోవాలి. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ఓటర్లతో తప్పనిసరిగా ప్రతిజ్ఞ చేయిస్తున్నాం.

- ఎస్‌వి నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి.

ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారినప్పుడు పూర్వ చిరునామాకు సంబంధించిన గుర్తింపుకార్డు జిరాక్స్, ప్రస్తుత చిరునామా ధ్రువపత్రాన్ని జత చేయాలి.

ఫారం-6ఏ : ఎన్నారైలు ఫారం-6ఏ నింపాలి. అందుకు వారు నివసిస్తున్న దేశాల్లో సిటిజన్ మెంబర్‌షిప్ లేదని అక్కడి అంబాసిడర్‌తో డిక్లరేషన్ పత్రం జత చేయాల్సి ఉంటుంది.

జిల్లాలో 19.40 లక్షల మంది ఓటర్లు..

జిల్లా తుది ఓటర్ల జాబితాకి సంబంధించి 2184 పోలింగ్ కేంద్రాలలో 19,40,628 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 9,65,685 మంది పురుషులు కాగా 9,74,649 మంది మహిళలు మరియు ఇతరులు 294 మంది ఉన్నారు. కర్నూలు నియోజకవర్గంలో 2,67,239 మంది ఓటర్లు, పాణ్యంలో 3,03,900 మంది ఓటర్లు, పత్తికొండలో 2,17,180 మంది ఓటర్లు, కోడుమూరులో 2,25,850 మంది ఓటర్లు ఉన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 2,34,981 మంది, మంత్రాలయంలో 1,96,831, ఆదోని నియోజకవర్గంలో 2,47,170 మంది ఓటర్లు, ఆలూరులో 2,47,477 మంది ఓటర్ల ఉన్నారు.

సేఫ్ సిటీగా మార్చేందుకు చర్యలు

- అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టపై ప్రత్యేక నిఘా - ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తాం
- సమస్యలుంటే పోలీసు వెబ్ సైట్ లింకుతో ఫిర్యాదు - ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్



కర్నూలు నగరాన్ని సేఫ్ సిటీగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నామని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాత్రి గస్తీకి 22 వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కర్నూలు నగరంలో రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేశామని చెప్పారు. కర్నూలు నగర ప్రజలకు ఎక్కడ సమస్యలున్నా పోలీసు పెట్రోలింగ్ చేయాలని తెలిపారు. కర్నూలు పోలీసు వెబ్ సైట్ http://kurnoolpolice.in/safecity లింక్‌ను క్లిక్ చేసి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ లింక్‌పై క్లిక్ చేసిన తర్వాత పేరు, మొబైల్ నెంబర్, సమస్య, ఏ ఏరియాలో పోలీసు పెట్రోలింగ్ (గస్తీ), ఏ పోలీసు స్టేషన్ పరిధి, ఏ సమయంలో పోలీసు పెట్రోలింగ్ కావాలనే విషయాలు నమోదు చేసిన తర్వాత సబ్మిట్ చేయాలని తెలిపారు. కర్నూలు సేఫ్ సిటీ పోలీసులు ప్రతి రోజూ రాత్రి 7 నుంచి ఉదయం 5 వరకు గస్తీ నిర్వహిస్తారన్నారు. ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. ఇప్పటి వరకు 79 మంది http://kurnoolpolice.in/safecity లింక్‌ను క్లిక్ చేసి ఫిర్యాదులు నమోదు చేసి, లబ్ధి పొందారని వివరించారు.

పిపిఎస్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

- పాత వంతెనలు, రోడ్ల మరమ్మతులు పూర్తి చేస్తామని గతేడాది సిఎం ఇచ్చిన హామీ ఏమైంది..?
- వక్కెర బ్రిడ్జిపై పడ్డ పెద్ద రంధ్రం వద్ద ప్రమాద సూచికను ఏర్పాటు చేసిన పిపిఎస్ఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వ అధికారుల అనాలోచిత నిర్ణయం వల్ల బస్సు ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందంటూ పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శిథిలావస్థలో ఉన్న కల్లూరు వక్కెర వాగు వై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎం. నాగరాజు, జి. లక్ష్మన్న మాట్లాడుతూ ఇంట్లో ఎలక ఉందని ఇల్లు తగలేసిన చందంగా ట్రాఫిక్ సమస్య పేరుతో శిథిలమైన బ్రిడ్జి(వంతెన)ఇరుకైన రోడ్లపై బస్సులు తిప్పుతున్నారని విమర్శించారు. శిథిలావస్థకు చేరిన కల్లూరు ఒక్కెర బ్రిడ్జి బస్సులు తిప్పడం ప్రమాదకరమన్నారు. పాత బ్రిడ్జిలు రోడ్ల మరమ్మతులు పూర్తి చేస్తామని గతేడాది ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. శిథిలావస్థలో ఉన్న ఒక్కెర బ్రిడ్జిని కూలగొట్టి దాని స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని, అంతవరకు బస్సులో తిప్పరాదని కోరారు. బ్రిడ్జిపై పడ్డ పెద్ద రంధ్రం దగ్గర ప్రమాద పిపిఎస్ఎస్ సూచికను ఏర్పాటు చేశారు. సంఘం నగర నాయకులు పి.ఇక్బాల్, ఎం.యాకోబు, ఎల్.సవారన్న, ఎస్.రమణ గౌడ్, టిసి.కేసన్న, ఎ.విశ్వనాథ్, ఓంకార్, సివి.వర్మ పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న నాయకులు

డబ్బులు వసూలు చేస్తే సహించబోం

- కలెక్టర్ కోటేశ్వర రావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఆరోగ్యశ్రీ రోగుల నుంచి డబ్బులు వసూలు చేసి వైద్యం చేస్తున్నారనే ఫిర్యాదులు ఏ ఒక్క ఆస్పత్రిపై వచ్చినా సహించే ప్రసక్తే లేదని కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత ఆస్పత్రుల యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్యశ్రీ అమలుపై సంబంధిత వైద్యాధికారులు, ప్రయివేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. అయినా జిల్లాలో ఉన్న 9 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ రోగుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు రావడంతో ఆస్పత్రి యాజమాన్యాలపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి ఫిర్యాదులు రావడం వల్ల అంతిమంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. డబ్బు వసూలు చేసిన 9 ఆస్పత్రుల యాజమాన్యాలు రీఫండ్ చేసినప్పటికీ రెండు సార్లు పెనాల్టీ వేసేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్‌ను ఆదేశించారు. ఆస్పత్రి యాజమాన్యాలపై మళ్లీ ఇటువంటి ఫిర్యాదులు రాకుండా, ఆరోగ్యశ్రీ రోగులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డిసిహెచ్ఎస్ రాంజి నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ రఘు, ప్రయివేట్ ఆస్పత్రి యాజమాన్యాలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వర రావు

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- వారోత్సవాల ముగింపు సభలో ఎంపీ సంజీవ్ కుమార్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎంపీ డాక్టర్ ఎస్.సంజీవ్ కుమార్ తెలిపారు. మంగళవారం కేంద్రీయ విద్యాలయంలో రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డిటిసి శ్రీధర్‌తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో రోడ్డు భద్రత అంశంపై నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక ప్రమాదాలు భారతదేశంలో చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రధానంగా రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం, మానవ తప్పిదం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. దేశ జనాభాలో 3.5 శాతం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇది గుండె జబ్బుల మృతుల సంఖ్య కంటే అధికమని తెలిపారు. తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో జీబ్రా క్రాసింగ్ లైన్ మీదనే రోడ్డు దాటాలని తెలిపారు. టర్నింగ్ పాయింట్లలో అడ్డంగా ప్రయాణించరాదని, రోడ్లపై ఆటలాడడం, పరుగెత్తడం వంటి పనులు చేయరాదని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. లైసెన్స్ పొందకుండా వాహనాలను తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వరాదన్నారు. పాఠశాలలో మైదానాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిటిసి శ్రీధర్ మాట్లాడారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు వారోత్సవాలను నిర్వహించామని తెలిపారు. రవాణా శాఖలో జిల్లాలో నూతనంగా డ్రైవింగ్ లైసెన్స్‌ల మంజూరు కోసం ఆటోమేషన్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ సిస్టం వచ్చే నెల నుంచి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఈ విధానంలో డ్రైవింగ్ టెస్ట్ సెన్సార్ల ద్వారా నిర్వహిస్తామన్నారు. డ్రైవింగ్‌లో, పరీక్ష నిర్వహణలో పొరపాట్లు తలెత్తకుండా ఉండడమే కాకుండా పారదర్శకత ప్రదర్శించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎల్ఎల్ఆర్ విధానాన్ని కూడా ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టామన్నారు. ఢిల్లీ లాంటి మహానగరాల్లో అవలంభిస్తున్న బెస్ట్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుందని తెలిపారు. అనంతరం ఆర్‌టిఒ రమేష్ మాట్లాడారు. రోడ్డు భద్రత అంశంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ ఆంజనేయులు మాట్లాడుతూ... ఇంగ్లీష్ వ్యాసరచనలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎన్.నాగ సంజన, వి.రిషిక, టి.మోహన్ తేజ ఈశ్వర్, హిందీ వ్యాసరచనలో కోరి రిషిక, మహబూబ్ బాషా, జితేందర్, ఆంగ్ల వక్తృత్వ పోటీలో రిషిక, తులసి రెడ్డి, జె.లిబాకాన్ విజేతలుగా నిలిచారని తెలిపారు. ఎంవిఐలు రవీందర్ కుమార్, మనోహర్ రెడ్డి, ఎఒ వెంకట్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పి.అజీజ్ ఖాన్, కానిస్టేబుల్ సుబ్బయ్య, భాస్కర్, పాఠశాల లైబ్రేరియన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీ



ఆర్థిక సహాయం అందుకున్న విద్యార్థినిలతో మలబార్ గోల్డు నిర్వహకులు

మలబార్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సాయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మంగళవారం మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సాయం మంజూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎమ్మెల్యేలు హఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి కెఎల్ఆర్‌కె. కుమారిలు పాల్గొన్నారు. ఎంపిక చేసిన 336 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ మలబార్ సంస్థ ప్రతి ఏడాది ప్రతిభగలిగిన విద్యార్థినిలను ఎంపిక చేసి వారికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. బాలిక విద్యాభివద్ధికి ఈ సంస్థ తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఇన్చార్జి ఫయాజ్ తో పాటు సభ్యులు విద్యార్థినిలు పాల్గొన్నారు.


బివి స్వరూప్ సిన్హాదంతపతులను సన్మానిస్తున్న మంత్రి వేణుగోపాల్, తదితరులు

బివి స్వరూప్ సిన్హా దంపతులకు జాతీయ సమైక్యతా పురస్కారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరానికి చెందిన డాక్టర్ స్వరూప్ సిన్హా, వయోల సిన్హా దంపతులకు భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో అమెరికా ఇండియా సంయుక్త ఆధ్వర్యంలోని హెల్త్ కేర్ అంతర్జాతీయ సంస్థ జాతీయ సమైక్యతా పురస్కారం అందజేసింది. ఈ దంపతులు మాంటిసోరి, ఉస్మానియా మహిళా డిగ్రీ కళాశాల ల్లో అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. బహుముఖీయ ప్రజ్ఞను చూపుతూ సంగీత, సాహిత్య రంగాలలో ఎనలేని ప్రతిభ చూపుతున్నారు. వయోల సిన్హా విశ్వవిద్యాలయం నుండి రెండు బంగారు పతకాలను సాధించి నేషనల్ ఎలిజి బులిటీ టెస్ట్‌లో ఉత్తీర్ణులై అధ్యాపకులుగా స్థిర పడ్డారు. సంస్థ అధ్యక్షులు లయ న్ కొల్లూరి చంద్ర శేఖర్ వీరి ప్రతిభను గుర్తించి అవార్డ్ కు ఎంపిక చేశామన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, బిసి కార్పొరేషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, పర్యాటక శాఖ మంత్రి ఉప్పల శ్రీనివాసగుప్త, ఎర్ర బెల్లిఉషా దయాకర్ రావు, దైవజ్ఞ శర్మ ప్రసంగిస్తూ ఈ దంపతులను ఆశీర్వదించారు.

రూ.21కోట్లతో హంద్రీపై వంతెన నిర్మాణం

శంకుస్థాపన చేసిన ఆర్థిక శాఖమంత్రి

మాట ఇచ్చి చిరకాల వాంఛ నెరవేర్చాడు : ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

ప్రజాశక్తి-కోడుమూరు

హంద్రీ నదిపై హైలెవల్ వంతెన నిర్మాణం , గోరంట్ల గ్రామం నుంచి కొత్తపల్లి గ్రామం వరకు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.21 కోట్ల నిధులతో నిర్మిస్తున్న వంతెన శిలాఫలకాన్ని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యేలు మంగళవారం ఆవిష్కరించారు. రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వారిలో మంత్రి బుగ్గన, ఎంపీతో పాటు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, డాక్టర్ జె.సుధాకర్, కంగాటి శ్రీదేవి, కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఇ సుబ్రమణ్యం ఉన్నారు. వారు ముందుగా అమడగుంట్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అమడగుంట్ల గ్రామం నుంచి గోరంట్ల గ్రామం వరకు ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. ఆయన మాట్లాడుతూ చిరకాల వాంఛ నెరవేర్చిన జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈప్రాంతంలో ఇంతమంది బడా నాయకులు ఉన్నా ఈ సమస్య తీరలేదని, జగనన్న పాదయాత్ర సందర్భంగా నవంబర్ 27న వంతెన నిర్మిస్తామని మాట ఇచ్చి నెరవేర్చారని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి పెట్టుకొని కొంతమంది ప్రతిపక్ష నాయకులు విమర్శించడం చాలా హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని విమర్శలను వెనక్కి తీసుకోవాలన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు జగనన్నతోనే ప్రయాణం చేస్తానన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండలం ఎర్రగుడి గ్రామం మీదుగా గోరంట్లకు వచ్చినప్పుడు ఆనాడు నియోజవర్గ రైతుల పడుతున్న కష్టాలను చూసి బ్రిడ్జి నిర్మించాలని వైఎస్. జగన్‌ను కోరగా ఆనాడు బహిరంగ సభలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బాలకృష్ణ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



సర్పంచుల నిధులు ఇప్పించండి

కేంద్రమంత్రికి సర్పంచుల సంఘం వినతి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి దేవాన్స్ చౌహాన్‌కు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ , సర్పంచుల సంఘం ప్రతినిధి బృందం స్థానిక ప్రభుత్వ అతిథి గహంలో వారిని కలిసి వినతి పత్రం అందించినట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి తెలిపారు. వినతి పత్రం సమర్పించిన అనంతరం కేంద్ర మంత్రితో ప్రతినిధిబృందం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయితీలకు రూ.7669 కోట్లు కేటాయిస్తే ఆ నిధులను రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా సర్పంచుల సంతకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించి సొంత పథకాలకు వాడుకోవడంతో గ్రామాల్లో ప్రజలకు కావలసిన కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు శానిటేషన్, లైటింగ్ మొదలగునవి కల్పించలేక వారిని నమ్మిన వారికి ఓటేసిన ప్రజలకు ఏమి పనులు చేయలేక తీవ్ర అవమానాలకు గురి అవుతున్న సర్పంచుల ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించిన నిధులను తిరిగి సర్పంచుల ఖాతాలో జమ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు స్పందించిన కేంద్రమంత్రి తప్పకుండా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రికి , ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి సర్పంచులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా కార్యదర్శి బి.భాగ్యరత్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న సర్పంచుల సంఘం నాయకులు

జర్నలిస్టు ల రైల్వే పాస్లు పునరుద్ధరించాలి : ఎపిడబ్ల్యుజెఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ :

జర్నలిస్టులకు రైల్వే ప్రయాణాల్లో రాయితీని పునరుద్ధరించాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఐటి శాఖామంత్రి దేవాన్స్ చౌహన్‌కు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నగర అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, నాగేంద్రలు నగర ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు వినయ్‌కుమార్, చంద్రమోహన్ మంగళవారం వినతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు రైల్వే ప్రయాణానికి రైల్వే పాస్‌లపై రాయితీ పొందేవారని కరోనా కోవిడ్ తర్వాత రైల్వే పాస్ రాయితీ తొలగించారన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు రైల్వే ప్రయాణాల్లో ప్రయాణించలేకపోతున్నారన్నారు.. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న నాగేంద్ర, తదితరులు

ఉపాధి కింద దినసరి వేతనం రూ 600 ఇవ్వాలి

ప్రజాశక్తి- సి బెళగల్ :

ఉపాధిహామీ పథకం కింద ప్రతి కూలికి దినసరి వేతనం రూ.600 ఇవ్వాలని వ్యకాస మండల నాయకులు జె. మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల ప్రజా సంఘాలతో సమీక్షించి ఎపిఒ లక్మన్నకు వినతిని అందించారు. పనులు లేక ప్రజలు పల్లెలు వదలి వలసపయనం పట్టారని, తల్లిదండ్రుల వెంటనే సైతం విద్యార్థులు వెళ్లి విద్యకు దూర మయ్యారని తెలిపారు. సిబెళగల్ మండలంలో సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా దినసరి వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. కరవు గ్రామాలను గుర్తించి 14 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని కోరారు. నగేష్, గోపాల్, మునిస్వామి, వీరాంజినేయులు, హుస్సేనప్ప, శాంతి పాల్గొన్నారు.


ఎపిఒ లక్ష్మన్నకు వినతి అందజేస్తున్న దృశ్యం

ఎకరాకు ఆరు క్వింటాళ్ల శనగలు ఖాయం : ఎఒ

ప్రజాశక్తి- సి బెళగల్

ఈ ఏడాది ఎకరాకు శనగ పంట ఆరు క్వింటాళ్ల ఖాయమని ఎఒ మల్లేష్ కుమార్ అన్నారు. మంగళవారం చింత మానుపల్లిలో సిబ్బంది పంటకోత ప్రయోగం చేపట్టగా దీనిని ఆయన పర్యవేక్షించారు. గతేడాది దిగుబడి తగ్గిందని, ఈ ఏడాది పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.


పంటకోత ప్రయోగంలో ఎఒ మల్లేష్‌కుమార్

వలసలు వద్దు.. పనులు సృష్టించుకోవాలి

- డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం


సమావేశంలో మాట్లాడుతున్న పీడీ అమర్‌నాథ్‌రెడ్డి

ప్రతి గ్రామంలో అందరికీ పనులు కల్పిస్తామని, ఎవరూ వలసలు వెళ్లవద్దని డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పొదలకుంట, గోతులదొడ్డి, గుడికంబాలి గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిల్లలతో సహా వలసలు వెళ్లడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. గ్రామంలోనే ఉండి ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలతో పనులను సృష్టించుకుని నలుగురికి ఉపాధి కల్పించేలా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఉపాధి హామీ పనులు చేస్తూనే, కరువు కాలంలో కూరగాయలు, మునగ, పండ్ల తోటలు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ప్రతి వ్యక్తి ఈ దిశలో ఆలోచిస్తే అందరికీ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కుటుంబాలతో సహా వలస వెళ్లడం వల్ల పిల్లలు చదువుకు దూరమవుతారన్నారు. పట్టణాలకు వెళ్లగానే ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ చట్టం ద్వారా అందరికీ పనులు కల్పించే బాధ్యత తమదేనని చెప్పారు. వేతనాలు రావడం లేదని ఉపాధి కూలీలు పీడీ అమర్‌నాథ్‌రెడ్డిని ప్రశ్నించగా, సాంకేతిక లోపాల వల్ల కొంతవరకు ఆలస్యమైన విషయం నిజమేనని తెలిపారు. అయినా సకాలంలో వేతనాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఉపాధి కూలీల విన్నపం మేరకు వంద రోజుల నుంచి 150 రోజుల పని దినాలు కల్పించడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎంపిడిఒ జగన్మోహన్ రెడ్డి, ఎపిఒ జుబేర్, సిబ్బంది ఖాదర్ బాషా పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందాలి

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు: సంక్షేమ ఫలాలను ప్రజల చెంతకు చేర్చి వారి మన్ననలు పొందా లని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం స్థానిక ఉప్పర కల్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా నందవరం మండల జెసిఎస్ కన్వీనర్‌గా చాంద్ బాషను పరిచేయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను గుర్తించాలని తెలిపారు. వారిలో 50 ఇళ్లకు ఇద్దరిని గృహ సారథులుగా ఎంపిక చేయాలన్నారు. ఈ ప్రక్రియ నెలాఖరులోపు పూర్తి కావాలని తెలిపారు. తర్వాత గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, జెసిఎస్ మండలాల ఇన్‌ఛార్జీలు ప్రజలతో మమేకమై పని చేయాలని చెప్పారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. సచివాలయ, వాలంటీరు వ్యవస్థలతో ప్రభుత్వానికి మంచి పేరొచ్చిందన్నారు. దానిని నిలబెట్టాలని, మరోసారి పార్టీని గెలిపించి అధికారంలోకి వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ శివప్ప గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అతావుల్లా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి, వెంకటేష్ రెడ్డి, శరత్ కుమార్ పాల్గొన్నారు.

వలసల నివారణకే 'ఉపాధి'

- పత్తికొండ ఆర్‌డిఒ మోహన్‌దాస్

ప్రజాశక్తి - ఆస్పరి:


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ మోహన్ దాస్

గ్రామాల్లోని ప్రజలు వలసలు వెళ్లకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేస్తున్నాయని పత్తికొండ ఆర్‌డిఒ మోహన్ దాస్, ఆలూరు ఎడిఎ మల్లీశ్వరి తెలిపారు. మంగళవారం ఆస్పరి, జోహరాపురం, బిల్లేకలు, కారుమంచి గ్రామాల్లో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా సొంత గ్రామాల్లోనే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పస్తున్నామని తెలిపారు. జాబ్ కార్డు లేని వారు కొత్త జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉపాధి మేటీలు మాట్లాడుతూ... కొత్త పద్ధతి ద్వారా రోజుకు రెండు సార్లు జియోట్యాగింగ్ చేయాలని, లేకపోతే వారం రోజులు పని చేస్తే, ఐదు రోజుల పని చేసినట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తోందని అధికారుల ముందు వాపోయారు. కొత్త నిబంధనలు రద్దు చేసి పాత పద్ధతి ప్రకారం మాన్యువల్ మస్టర్లలో ప్రజెంట్ వేసేలా చూడాలని కోరారు. కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, ఎపిఒ కృష్ణమోహన్, ఎగ్జిక్యూటివ్ అధికారి రామాంజనేయులు, విఆర్‌ఒ హరి నాయక్, వైసిపి నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ న్యాయం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం - మంత్రికి ఘన స్వాగతం పలికిన దౌల్తాపురం, నంచర్ల నాయకులు

ప్రజాశక్తి - చిప్పగిరి

జగనన్న ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ ఆర్థిక సహాయంలో న్యాయం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. మంగళవారం మండలంలోని దౌల్తాపురం, నంచర్ల గ్రామాల్లో మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. సర్పంచులు లక్ష్మీదేవమ్మ, భీమా అధ్యక్షతన మంత్రి, వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ నారాయణ స్వామి, దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులుకు వైసిపి నాయకులు స్వాగతం పలికి పూలమాల, శాలువాలతో సన్మానించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి జయరాం

సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించి వారి పనితీరు, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న చిన్న రాయుడు భార్యకు రూ.7 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ఒక్క సచివాలయ పరిధిలో ప్రభుత్వం నుంచి రూ.14.77 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూరిందని తెలిపారు. అలాగే రహదారుల నిర్మాణానికి రూ.3 కోట్లతో ఎస్టిమేట్ చేయించామన్నారు. ఇరు గ్రామాల్లో తాగునీటి వసతికి జల్ జీవన్ పథకం కింద రూ.31 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. వైస్ ఎంపిపి నరసింహులు, సర్పంచి గోవిందరాజులు, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, వైసిపి నాయకులు ధర్మేంద్ర, రంగస్వామి, మాజీ సర్పంచి మల్లికార్జున, సేకన్న, రమేష్, ప్రకాష్ రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ సుధాకర్ రాజు, ఎఒ ఆనంద్, ఇఒఆర్‌డి సంజన, ఎపిఒ మాధవ శంకర్, ఎపిఎం నాగార్జున, సూపర్‌వైజర్ ప్రసూన, ఎస్‌ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

సామాజిక సేవలో పాలుపంచుకోవాలి

- ఆదోని క్లబ్ భవనాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదోని క్లబ్ సభ్యులు చొరవ చూపాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం రైల్వే స్టేషన్ రోడ్డులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించారు. క్లబ్ జనరల్ సెక్రటరీ, మాజీ కౌన్సిలర్ రామచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అభిషేక్ కుమార్ మాట్లాడారు. ఆదోని ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. క్లబ్‌లో ఆర్థికంగా ఉన్నవారే సభ్యులుగా ఉన్నారని, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో కూడా పాలు పంచుకోవాలని తెలిపారు. హెల్త్ క్యాంపులు, ఎడ్యుకేషన్, ఇతర సమస్యలు, ఆపదలో ఉన్న వారికి చేయూత ఇవ్వాలని సూచించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. 1954 నుంచి క్లబ్ నిర్వహణ కొనసాగుతోందని తెలిపారు. అప్పటి నుంచి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని తెలిపారు. క్లబ్ సెక్రటరీ రామచంద్ర, జాయింట్ సెక్రటరీ కొత్రేష్, ఈసీ మెంబర్ వెంకటేశ్వర రెడ్డి, బాబు, మింటూ అగర్వాల్, వాసు, సంజీవరెడ్డి, బసాపురం రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, దేవేంద్రప్ప, భాస్కర్ రెడ్డి, గుడిసె శ్రీరాములు, గ్యాస్ మల్లికార్జున్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, శేషిరెడ్డి, షేక్షావలీ, సోమిరెడ్డి, న్యాయవాది హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

- జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు జగదీష్

ప్రజాశక్తి - ఆదోని


మాట్లాడుతున్న న్యాయవాదులు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కెఇ.జగదీశ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దానెట్టి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ భట్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వైఆర్.మల్లికార్జున కోరారు. ఆదోని నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం ఆదోనిలో న్యాయవాదులను కలిసి పార్టీ బలోపేతనానికి లీగల్ సెల్ నిర్మాణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీ కేడర్‌కు దిశా నిర్దేశం చేస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూ, వైసిపి దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు నడుంబిగిస్తూ లోకేష్ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. త్వరలో టిడిపి లీగల్ సెల్ నియోజకవర్గం కమిటీలను పూర్తి చేస్తామని చెప్పారు. న్యాయవాదులు వై.దేవరాజ్, ఎస్‌వి.మల్లికార్జున, బి.మస్తాన్ వలీ, ఐసి.రామకృష్ణ, ఐటిడిపి ఆదోని నియోజకవర్గ సభ్యులు సజ్జాద్ హుస్సేన్, విజయ్, వీరేష్ పాల్గొన్నారు.

వలసలు నివారించి.. ఉపాధి పనులు కల్పించండి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి - దేవనకొండ

వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉపాధి పనులు కల్పించాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ కోరారు. వలసల నివారణకు ప్రభుత్వం, అధికారులు నిర్దిష్టమైన చర్య తీసుకోకపోగా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. మంగళవారం మండలంలోని దేవనకొండ, తెర్నేకల్, కోటకొండ, కరివేముల గ్రామ సచివాలయాల ముందు ఆందోళనలు చేపట్టి, కుంకనూరు, పల్లెదొడ్డి గ్రామాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వీరశేఖర్, వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ బాషా, రైతు సంఘం నాయకులు శ్రీరాములు మాట్లాడారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నెల రోజులుగా వలసలు ఎక్కువయ్యాయని తెలిపారు. వ్యవసాయ కూలీలే కాకుండా చిన్న, సన్న కారు రైతులు కూడా వలస పోతున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి చూపడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని, రూ.600 వేతనం వచ్చేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కరువు నేపథ్యంలో కేరళ ప్రభుత్వం తరహాలో 14 రకాల నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని, కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. నాయకులు అశోక్, నాగేష్, నాగేంద్ర, బజారి, పరమేష్, బడే సాబ్, కెపి.రాముడు, లక్ష్మీరెడ్డి, రంగడు, మహేష్, బండ్లయ్య పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని మదిరే, మాంత్రికి, సంతేకుడ్లూరు, ఢణాపురం, తదితర గ్రామాల్లో వ్యకాస ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, వ్యకాస మండల అధ్యక్షులు జి.రంగనాథ్, కెవిపిఎస్ మండల కార్యదర్శి బి.తిక్కప్ప, రైతు సంఘం నాయకులు తిక్కన్న, కెవిపిఎస్ సంతేకుడ్లూరు కార్యదర్శి పరమేష్, కెవిపిఎస్ మండల నాయకులు చక్రవర్తి, అంజి, వ్యకాస నాయకులు చిన్న ముక్కన్న, లక్ష్మన్న, పెద్ద ముకప్ప పాల్గొన్నారు. **ఆస్పరి** ఎపిఒ కృష్ణ మోహన్‌కు, మండలంలోని హలిగేరి, కైరుప్పల, ములుగుందం గ్రామాల్లో సచివాలయాల పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, రైతు సంఘం మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వ్యకాస మండల అధ్యక్షులు మహానంది, నాయకులు నరసింహులు, రామాంజనేయులు, రవి, రంగన్న, రామకృష్ణ, దస్తగిరి, నారాయణ, ఈరన్న, నవీన్, మారుతి పాల్గొన్నారు.


దేవనకొండ: అధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు


ఆదోనిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


ఆస్పరిలో ఎపిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లద్దె పురుగుపై అవగాహన అవసరం

- ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, ఎఒ జీరా గణేష్

ప్రజాశక్తి - మంత్రాలయం

వేరుశనగ, పొగాకు పంటలను ఆశించే లద్దె పురుగు నివారణకుపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, ఎఒ జీరా గణేష్ సూచించారు. మంగళవారం మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో రైతులకు లద్దె పురుగు నాలుగు దశలను వివరించారు. వివిధ దశల్లో లద్దె పురుగు విధానాన్ని తెలిపారు. ఎఇఒ నరసింహుడు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

- సర్పంచి చాముండేశ్వరి

ప్రజాశక్తి - హొళగుంద

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎల్లార్తి సర్పంచి కురువ చాముండేశ్వరి కోరారు. మంగళవారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచి చాముండేశ్వరి అధ్యక్షతన వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని, సులభ్ కాంప్లెక్స్, టోల్‌గేట్ వేలం వేయాలని తెలిపారు. వేసవిలో తాగునీరు ఇబ్బంది లేకుండా గ్రామంలో కొత్త పైపు లైను వేస్తామని చెప్పారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి మహ్మద్ షఫీ, వార్డు సభ్యులు పద్మావతి, మల్లయ్య, ఆగిరమ్మ, మల్లమ్మ, సాహెరా భాను పాల్గొన్నారు.

ఎర్రమట్టిని తరలిస్తున్న 8 ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి - నందవరం

హాలహర్వి గ్రామంలో అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న 8 ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు విఆర్‌ఒ వాణి తెలిపారు. మంగళవారం ఆమె హాలహర్వి గ్రామం సరిహద్దులోని శ్రీఆంజనేయ స్వామి మాన్యం భూమిలో ఎర్రమట్టిని తరలిస్తున్నారని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. దాదాపు 8 ట్రాక్టర్లు ఎర్రమట్టిని తరలిస్తుండడంతో వాటిని పట్టుకుని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ట్రాక్టర్ యజమానుల వివరాలు సేకరించి, చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతున్నట్లు ఆమె తెలిపారు.

అనుమతి తీసుకోవాల్సిందే

- డిప్యూటీ తహశీల్దార్ రఘువీరా

మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ, ప్రయివేట్ భూముల్లో ఎర్ర మట్టిని తరలించాలంటే కచ్చితంగా రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాల్సిందే. ప్రభుత్వ భూములైతే కచ్చితంగా రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలి. ప్రయివేట్ భూములైతే తహశీల్దార్ కార్యాలయానికి ముందస్తు సమాచారం అందించి తర్వాత ఎర్రమట్టిని తరలించుకోవాలి. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా ఎర్రమట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందితే ట్రాక్టర్‌ను సీజ్ చేసి, యజమానులపై కేసు నమోదు చేస్తాం.

ఈద్గా అభివృద్ధికి విరాళం

- మాట నిలుపుకున్న రాంపురం రెడ్డి సోదరులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని మాధవరం గ్రామంలో ఈద్గా నిర్మాణానికి ఆర్థికంగా సహాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల విరాళం అందించి రాంపురం రెడ్డి సోదరులు మాట నిలుపుకున్నారని ముస్లిం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగ్రామం రాంపురంలో వైసిపి నాయకులు, ఎమ్మిగనూరు ఆర్‌టిసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వై.సీతారామిరెడ్డి రూ.2 లక్షల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముస్లింలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో మాధవరం ఈద్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. అందులో భాగంగానే ఆర్థిక సహాయం చేశామని ఆయన పేర్కొన్నారు.

చెట్నిహళ్లిలో పల్లె నిద్ర

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో పల్లె నిద్ర నిర్వహించారు. మంగళవారం ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో పల్లె నిద్ర ద్వారా గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలను వివరించారు. నేరాల నియంత్రణకు గ్రామంలోని కూడళ్లలో, వీధుల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, సైబర్ నేరాలపై, లోను యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, కర్ణాటక మద్యం రవాణా, భూసమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్సీ కాలనీకి తాగునీటి పైపులైన్

ప్రజాశక్తి - హాలహర్వి

పట్టణంలోని ఎస్సీ కాలనీలో పజల తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని సర్పంచి మల్లికార్జున మంగళవారం తాగునీటి పైపులైను వేసేందుకు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాగునీరు లేక ఎస్సీ కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తక్షణమే స్పందించి పైపులైన్ విస్తరణ పనులను జెసిబితో ప్రారంభించినట్లు చెప్పారు. ఎస్సీ కాలనీ ఎంపిడిఒ కార్యాలయం నుంచి కొరిసే గేరి వరకు సుమారు 100 మీటర్లు పొడవున పైపులైను విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎపిఒ వలీబేగ్, టిఎ రమేష్ పాల్గొన్నారు.

ఆడపిల్లల సంరక్షణపై శ్రద్ధ చూపాలి

- ఎస్ఎస్ఎ ఎపిసి వేణుగోపాల్
-ఘనంగా బాలికల దినోత్సవం

ప్రజాశక్తి - ఆదోని

తరతరాలుగా వివక్ష, అన్యాయానికి గురవుతున్న ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల జనరల్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అన్ని స్థాయిలలో ఆడపిల్లల పట్ల ప్రజల్లో ఆలోచన విధానంలో మార్పు రావాలని తెలిపారు. ఆడపిల్లల హక్కులను కాపాడడానికి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఇస్వి ఎస్ఐ విజయ లక్ష్మి మాట్లాడుతూ... ఆడపిల్లలు చదువులతోనే ఇల్లు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బాల్య వివాహాలు నేరమని, మహిళలకు ఎన్నో చట్టాలు ఉన్నాయని చెప్పారు. వాటిని వినియోగించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కోఆర్డినేటర్ మారుతి, సిఎంఒ రాజేశ్వరి, ప్రిన్సిపల్ శాంతి, అంజలి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్, నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. అంతకుముందు విద్యార్థినులకు డ్రాయింగ్, క్విజ్ పోటీలు, కుర్చీలాట నిర్వహించారు. విజేతలకు బుధవారం బహుమతులు ప్రదానం చేస్తామని ఐసిడిఎస్ ఆదోని అర్బన్ సిడిపిఒ ఉమామహేశ్వరి తెలిపారు. సూపర్‌వైజర్ స్వయం ప్రభ, మహాదేవి, సావిత్రి ఉన్నారు. **నందవరం** కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఇఒ సుదర్శన్ రెడ్డి సిఆర్‌పిఎఫ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ లింగన్న సేవలను అభినందించి సన్మానించారు. ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ నాగవేణి, జిల్లా కోకన్వీనర్ ఎల్లయ్య, రవి, జిల్లా సెక్రటరీ ఎస్.పవన్, రాజు, రాజేష్, మహిళ కో కన్వీనర్ బి.శివలక్ష్మి, సిఆర్‌పి ఉరుకుంద పాల్గొన్నారు. **దేవనకొండ** కెజిబివి పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆడపిల్లలపై చూపుతున్న వివక్షత గురించి పాఠశాల బాలికలు నాటక ప్రదర్శన చేపట్టారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాషిని, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ హరితలు బహుమతులు అందజేశారు. **కౌతాళం** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఒ నిర్మల దేవి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన బాలికలకు వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి, సర్పంచి పాల్ దినకరన్‌లు బహుమతులు అందజేశారు. ఐసిడిఎస్ సిబ్బంది లీలావతి, శివలింగమ్మ, గోవిందమ్మ, జయలక్ష్మి, పద్మ, ఉప సర్పంచి తిక్కయ్య, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, వడ్డే రాముడు, చౌదరి బసవరాజ్, ఈరన్న, ఎన్‌జిఒ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బాష పాల్గొన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న డాక్టర్ వేణుగోపాల్


కౌతాళంలో బహుమతులు అందజేస్తున్న దేశాయి ప్రహ్లాదాచారి


దేవనకొండలో బహుమతులు అందజేస్తున్న స్పెషల్ ఆఫీసర్ హరిత


ఆదోనిలో మాట్లాడుతున్న అర్బన్ సిడిపిఒ ఉమామహేశ్వరి


నందవరంలో మాట్లాడుతున్న ఎంఇఒ సుదర్శన్ రెడ్డి

పార్టీకి పూర్వవైభవం తెద్దాం

- 2024 ఎన్నికలే లక్ష్యం
- మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని టిడిపికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యమని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు తెలిపారు. గతంలో టిడిపి కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన వారిని పార్టీ మరువదని చెప్పారు. మంగళవారం పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాయలసీమ అధ్యక్షులు మద్దికెర రామకృష్ణను గుడిసె కృష్ణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కోసం పని చేయాలని కోరారు. స్పందించిన రామకృష్ణ పార్టీ కోసం పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యకర్తలంటే టిడిపి, టిడిపి అంటే కార్యకర్తలు అని తెలిపారు. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ


నాయకులతో మాట్లాడుతున్న గుడిసె కృష్ణమ్మ

ఛైర్మన్‌లు మాన్వి దేవేంద్రప్ప, మధిరే భాస్కర్ రెడ్డి, మాజీ ఛైర్మన్ బసాపురం రామస్వామి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్ మాట్లాడారు. టిడిపిలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. మద్దికెర రామకృష్ణ మాట్లాడుతూ... 2004లో పార్టీ కోసం పని చేశానని, తన సేవలు పార్టీకి అవసరమనుకుంటే నేటి నుంచే పని చేస్తానని తెలిపారు. తన సేవలను గుర్తించి టిడిపి ముఖ్య నాయకులు రావడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, నారాయణపురం షేక్షావలీ, బిటి.శ్రీనివాసులు, గిరిధర్, శివయ్య స్వామి పాల్గొన్నారు.


నాయకులను డప్పులతో, బాణసంచాతో ఆహ్వానిస్తున్న టిడిపి నాయకులు రాజశేఖర్

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

- ఆలయ ప్రారంభోత్సవం - శ్రీదేవమ్మ అవ్వను దర్శించుకున్న నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు


నృత్యం చేస్తున్న స్రవంతి

మండలంలోని మనేకుర్తి గ్రామంలో వెలసిన శ్రీదేవమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపన, నూతన ఆలయ ప్రారంభోత్సవం మంగళవారం వైభవంగా సాగింది. ఉదయం ప్రాతఃకాల పూజ, యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, కలశోద్వాసన, మహామంగళ హారతితో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బంధువులు, ఇంటి ఆడపిల్లలతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, సిపిఐ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, బళ్లారి మాజీ మేయర్ శశికళ, రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ, టిడిపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణ రెడ్డి, టిడిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి సులక్షణ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్లు దేవేంద్రప్ప, మాదిరే భాస్కర్ రెడ్డి, కురువ జయరాంకు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్ డప్పులు, బాణసంచాలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారి స్రవంతి భరత నాట్యం అలరించారు. అనంతరం మనేకుర్తి రాజశేఖర్ రాజకీయ, కులసంఘాల నాయకులకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. కృష్ణమోహన్, ఆదోని శ్రీకాంత్ రెడ్డి, మోహన్ ప్రసాద్, రఘురాముడు, మురళీ, సుంకన్న, గడ్డం రామకృష్ణ, శ్రీనివాసులు, పరమేష్, నాగరాజు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

- అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి - ఆదోని


ఎమ్మిగనూరులో ధర్నా నిర్వహిస్తున్న

అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, నాయకులు లక్ష్మన్న, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు పద్మ, సరోజ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆదోని అర్బన్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యవేక్షణ పేరుతో అంగన్వాడీలపై వేధింపులు ఆపాలని కోరారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచి, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** సిడిపిఒ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధనమ్మ, సిఐటియు డివిజన్ కార్యదర్శి రాముడు, నాగలక్ష్మి, శైలజ, నాగేశ్వరమ్మ, గ్రేషమ్మ, అత్తార్‌బీ, సునీత, చిట్టెమ్మ, వరలక్ష్మి, లక్ష్మీ, సుజాత, నాగలక్ష్మి, స్వప్న, మున్నీ, ప్రమీల పాల్గొన్నారు.



షారూఖ్ ఖాన్ అభిమానులతో కేట్ కట్ చేస్తున్న టిజి.భరత్

నారాలోకేష్ పాదయాత్ర విజయవంత మవ్వాలి : టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలంటూ తెలుగు యువత ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కర్నూలు నగరంలోని బుధవారపేట కనకదుర్గమ్మ ఆలయంలో చేసిన ఈ పూజల్లో కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి టిజి. భరత్ పాల్గొన్నారు. ఆలయంలో పూజలు చేశారు. అనంతరం 101 టెంకాయలు కొట్టారు. టిజి.భరత్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేపట్టడం మామూలు విషయం కాదన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యలు తెలుసుకొని ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించేందుకు లోకేష్ చేపట్టిన ఈ యాత్ర సక్సెస్ అవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని కోరుతున్నట్లు చెప్పారు. దేశంలో ఇంత భారీ పాదయాత్ర ఎవ్వరూ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు అబ్బాస్, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన షారూఖ్ ఖాన్ అభిమానులు

సినీ హీరో షారూఖ్ ఖాన్ అభిమానులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ వారికి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. షారూఖ్ ఖాన్ నటించిన పఠాన్ సినిమా విడుదల సందర్భంగా మౌర్య ఇన్‌లో అభిమానులతో కలిసి టిజి భరత్ భారీ కేకును కట్ చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా టిజి భరత్ వారికి సూచించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షారూఖ్ ఫ్యాన్స్ జిల్లా ప్రెసిడెంట్ ఆదిల్, వైస్ ప్రెసిడెంట్ సమీర్, సిటీ ప్రెసిడెంట్ ఆరిఫ్, అల్తాఫ్, టిడిపి నేతలు గున్నామార్క్, మెహబూబ్ ఖాన్, రమీజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

బాలికల ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి.సునీత అన్నారు. ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.సునీత ఈశ్వరమ్మ, జడ్‌పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ శివరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోర బాలికలకు రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాలు అరికట్టడం, లైంగిక దాడులు వారిపై జరిగే అత్యాచారాలపై మహిళ సాధికారత పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.



'యువగళం' జయప్రదం కోసం పూజలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

27న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారలోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కార్యకర్తలతో కలిసి కోడుమూరు టిడిపి ఇన్చార్జి ప్రభాకర్, జగన్నాథ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్ర ఏ ఆటంకం లేకుండా జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు, కర్నూలు టిడిపి బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు, కర్నూలు పార్లమెంటు ఉపాధ్యక్షులు పెరముపోగు రాజు, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి పసుపల షేక్షావలి, గార్గేయపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు సోఫీబేగ్, మహిళా అధికార ప్రతినిధి విజయలక్ష్మి, ఖాతున్ బీ, టిడిపి ముఖ్య నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.వి భాస్కర్ ను కర్నూలు విఆర్ కు బదిలీ చేశారని తెలిపారు.

పాదయాత్రను జయప్రదం చేయండి టిడిపి

ప్రజాశక్తి-గూడూరు

టిడిపి నేత నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కోడుమూరు టిడిపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. మంగళవారం మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారా లోకేష్ పాదయాత్రలో వైసిపి వెన్నుల్లో వణుకు పుట్టిస్తుందని, వైసిపి ప్రభుత్వానికి పతనం ఖాయమని అందుకే జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ర్యాలీని జరపకుండా జిఒలు అమలు చేశారని, ఆయనకు గుండెల్లో దడ పుట్టిస్తూ తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటారన్నారు. అందుకే ప్రజలు కూడా తెలుసుకున్నారని ఇలాంటి ప్రభుత్వం మనకు వద్దని రేపు జరగబోయే పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రేమట సురేష్ కోడుమూరు శేషావలి గుడిపాడు మహేశ్వర్ రెడ్డి పెంచికలపాడు కృష్ణ , తెలుగు శ్రీనివాసులు, కూరగాయల పెద్దచాందువలి, నరసింహులు కురుకుంది విజయకుమార్ ఆదం గొండరాజు గౌడన్న భాస్కర్ రంగన్న ఏసన్న పైకేర్ నాగరాజు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిఎస్‌కు కేంద్ర ఆదేశాలు తప్పనిసరిపాటించాలి

డిఆర్ఒ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టిడిఎస్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు.. మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన డిడిఒలకు ఇన్కమ్ టాక్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. డిఆర్ఒ నాగేశ్వరరావు , జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ రామచంద్ర రావు మాట్లాడారు. జిల్లా అధికారులకు టాక్స్ డిటెక్షన్ మీద అవగాహన కల్పిస్తూ వారు ఎటువంటి పొరపాట్లు చేయకుండా వారికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఉద్యోగస్తులు సొంతంగా ట్యాక్స్ అసెస్మెంట్ చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ ఎస్.రాజశేఖర్ (తిరుపతి శాఖ) ఈ సదస్సులో టాక్స్ డిడక్షన్ అట్ సోర్స్(టిడిఎస్) ఏ విధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి , ఏ మాసంలో చేయాలి దానికి సంబంధించిన సూచనలు , రూల్స్ ను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఇన్కమ్ టాక్స్ ఇన్‌కంట్యాక్సు కెవి. రంగారావు కలెక్టర్ కార్యాలయం ఎఒ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ జయలక్ష్మి , ఎస్‌టిఒ సునీల్ , జిల్లా అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికేట్స్ ఇచ్చే సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

బోగస్ డిప్లమా ఇన్ వెటర్నరీ సైన్స్ సర్టిఫికెట్లు భారీగా నిరుద్యోగులకు అమ్ముతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్–ఎఐవైఎఫ్ సంఘాలు డిమాండ్ చేశాయి. వృత్తి విద్యా శాఖ అధికారి జమీర్ బాషాకు ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు వినతి పత్రం సమర్పించారు. నకిలీ సర్టిఫికెట్లు కొంటున్నట్టు వస్తున్న ఆరోపణలపై విచారణ చేసి నిజా నిజాలు తేల్చాలని కోరారు. బోగస్ సర్టిఫికెట్లను సృష్టించి అమ్ముతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని వీటిపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిస్వామి, రమేష్, ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి ఆదాయానికి ప్రాధాన్యం

రూ.2.71 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

పారిశుధ్య కార్మికులకు రూ.10 లక్షల జీవిత బీమా

11 తీర్మానాలకు అమోద ముద్ర వేసిన నగర పాలక స్థాయీ సంఘం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగర అభివృద్ధికి, సంస్థ సొంత ఆదాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బివై. రామయ్య పేర్కొన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బివై. రామయ్య అధ్యక్షతన ఆయన చాంబర్లో స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిషనర్ ఏ.భార్గవ్ తేజ, సభ్యులు పుల్లమ్మ, సాన శ్రీనువాసులు, వైజ అరుణ, రాజేశ్వర్ రెడ్డి, మల్లికా బేగం, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఉపకమిషనర్ రమాదేవి, కార్యదర్శి లావణ్య, ఇంచార్జ్ ఎస్ఇ శేషసాయి, ఎంహెచ్ఒ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ చిన్నరాముడు తదితరులు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్, హాజరయిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

ఆమోదించిన తీర్మానాలు: కర్నూలు నగర పాలక సంస్థ ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరచడానికి కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని సర్వేనంబర్ 734, 735, ఎల్‌పి నంబర్ 6/72 నందు సి.క్యాంప్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ రోడ్ కుడి వైపు డ్రైనేజ్ పంప్ హౌస్ వద్దనున్న 18 సెంట్ల స్థలంలో స్వతహాగా పెట్రోల్, డిజిల్ పంపు అవుట్ లేట్ ఏర్పాటు చేయుటకు, పెట్రోల్, డిజిల్ ప్రోడక్టుల కార్పొరేషన్ల, పెట్టుబడి ,సహకారంతో స్వతహాగా అవుట్ లేట్ ఏర్పాటు చేసేందుకు ఆమోదించారు. కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని జోహరపురం నుండి నందికొట్కూరు రోడు కు వెళ్ళే 60 అడుగుల రోడ్ కుడివైపున ఉన్న నగర పాలక సంస్థ 20 సెంట్ల స్థలంలో స్వతహాగా పెట్రోల్ / డిజిల్ పంపు అవుట్ లేట్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ లో ఉన్న పెట్రోలియం ,డిజిల్ కార్పొరేషన్ల, పెట్టుబడి, సహకారంతో స్వతహాగా అవుట్‌లెట్ ఏర్పాటు చేసేందుకు ఆమోదించారు. కర్నూలు నగర పాలక సంస్థలో పని చేయుచున్న 4వ తరగతి ఉద్యోగులకు సరఫరా చేయాల్సిన యూనిఫాం (తెలుపు మరియు ఖాకి), చీరలు, రవికలు (బ్లౌస్) లు, టవల్స్ ,రెండు జతల చెప్పులను 2022–23 సంవత్సరానికి లేపాక్షి హ్యాండీ క్రాఫ్ట్ ఎంపోరియమ్, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (స్టేట్ గవర్నమెంట్ అండర్ టేకింగ్ ఏజెన్సీ) ద్వారా కొనుగోలుకు రూ.20.60 లక్షలను చెల్లించుటకు ఆమోదించారు. కొత్తగా నిర్మిస్తున్న 15.00 ఎంఎల్‌డి నీటి శుధి కేంద్రంలో పైప్ లైను, ప్రహరి గోడ , రోడ్లు వేయుటకు రూ.1.30 కోట్లను కేటాయించారు. అశోకనగర్ హెడ్ వాటర్ వర్క్ నందు క్లోరినేటర్ ,సెన్సార్ ఏర్పాటుకు రూ.33.50 లక్షలను మంజూరు చేయుటకు ఆమోదించారు. రిలయన్స్ మార్కెట్ నుంచి నాయుడు ఫంక్షన్ హాల్ వరకు కొత్తగా పైప్ లైన్ వేయుటకు రూ.17.00 లక్షలను కేటాయించేందుకు ఆమోదించారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో గఫూర్ నగర్ నందలి అమ్మ హాస్పిటల్ కు దగ్గరలో గఫూర్ నగర్ సైంటిఫిక్ పార్కులో రూ.1.80 కోట్లతో చేసిన వాకింగ్ ట్రాక్, సైన్స్ ఎక్యుప్మేంట్, వాటర్ ఫాల్స్ వంటి అభివృద్ధి పనులు చేసినందున, వాటి మెయింటనెన్స్ చేయుటకు పే అండ్ ప్లే పద్ధతిన పార్క్ ప్రవేశానికి రోజుకు రూ.5, నెల పాస్ కు రూ.100 లు చొప్పున బహిరంగ వేలం ద్వారా వసూలు చేయాలని నిర్ణయానికి ఆమోదించారు. 35వ వార్డులో చెన్నమ్మ కూడలి నుండి సుంకుల పరమేశ్వరి గుడి వరకు, రోడ్ తో వెడల్పు చేయుటకు, సెంట్రల్ మీడియన్ నిర్మించుటకు ఆయ్యే ఖర్చు రూ.50.00 లక్షలు మంజూరు చేశారు. 2వ వార్డు కింగ్ మార్కెట్ పక్కనున్న కమ్యూనిటీ హాల్ అసంపూర్తిగా ఉన్నందున టాయిలెట్లు, కిచెన్ షెడ్డు, ఫ్లోరింగ్, పెయింటింగ్, విద్యుత్ సరఫరా, వాటర్ సరఫరా వంటివి అభివృద్ధి చేయడానికి రూ.20 లక్షలు కేటాయించారు. నగర పాలక సంస్థ నందు పనిచేస్తున్న రెగ్యులర్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు రూ.10 లక్షల బీమాను చేసేందుకు ఒక్కొక్కరికి రూ.396 లు చొప్పున ఖర్చు చేసేందుకు ఆమోదించారు. కర్నూలు నగరంలోని 19వ వార్డు లో ఉన్న ఎల్‌పి నంబర్ 531/82లో గల అదనపు ఓపెన్ స్పేస్‌ను హై కోర్ట్ ఆఫ్ వారి ఉత్తర్వుల మేరకు డిరిమూవ్ చేయుటకు ఆమోదించారు.

రేషన్ దుకాణాల్లో 14 రకాల సరుకులివ్వాలి

ఉపాధి కూలీలకు దినసరి వేతనం రూ. 600 వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 14 రకాల నిత్యవసర సరుకులు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి దినసరి కూలి రూ.600 వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మండల నాయకులు రామస్వామి అధ్యక్షతన లొద్దిపల్లె, నన్నూరు గ్రామ సచివాలయాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. లొద్ది పల్లె విఆర్ఒ బాలన్నకు, నన్నూరు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి మధుసూదన్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చిన ప్రభుత్వాలు అధికారంలోకి రాగానే అవన్నీ విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడా పెట్టుబడిదారులు పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రాయతీలు ఇస్తున్న ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి బియ్యం తో పాటు కందిపప్పు, చెక్కర , మంచినూనె వివిధ రకాల సరుకులు అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వర్షాలు సక్రమంగా లేక వ్యవసాయ పనులు అరకొరగా దొరకడంతో పశ్చిమ ప్రాంతంలో వలసలు వెళ్ళే దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాసుంబాష, నాగేంద్ర, రోషన్న, శ్రీనివాసులు, గంగన్న , శేషన్న, నారాయణ, మహేష్, సుంకన్న, దానియేలు రాజేష్ పాల్గొన్నారు.



సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న నాగన్న తదితరులు

రసవత్తరంగా రాష్ట్ర స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలు

సెమీఫైనల్స్‌కు శ్రీకాకుళం, పశ్చిమగోదావరి,విజయనగరం, విశాఖ జట్లు

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

రాష్ట్ర స్కూల్ గేమ్స్అండర్ 17 వాలీబాల్ పోటీలలో భాగంగా బాలుర విభాగంలో శ్రీకాకుళం, పశ్చిమగోదావరి బాలికలు విభాగంలో విజయనగరం విశాఖ జట్లు సెమీఫైనల్స్ కు చేరాయని స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోసఫ్ లక్ష్మయ్య తెలిపారు. స్థానిక ఏ క్యాంపు మాంటిసోరి స్కూల్లో మంగళవారం జరిగిన బాలురక్వార్టర్ ఫైనల్ పోటీలలో శ్రీకాకుళం జట్టుఅనంతపురం జట్టుపై 25 డాష్ 23 27- 25 స్కోరుతో పశ్చిమగోదావరి జట్టుకృష్ణా జిల్లా జట్టుపై 25–20 25–13 స్కోర్ త గెలిచి సెమీస్‌కు చేరాయి. బాలికల విభాగంలో విజయనగరం జట్టు కడప జట్టుపై 25–25–28 స్కోర్ తో, విశాఖపట్నం జట్టు అనంతపురం జట్టుపై 25- 21, 25–20 స్కోర్ తో గెలిచి సెమీస్‌కు చేరాయి.



జాతీయ ఓటర్స్ డే ఘనంగా నిర్వహణ

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

జాతీయ ఓటర్స్ డే ను ఘనంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి కోటేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా స్థాయి జాతీయ ఓటర్స్ డే కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీ పరిధి, డివిజన్ స్థాయి, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో, జాతీయ ఓటర్స్‌డే నిర్వహిస్తున్నామన్నారు జాతీయ ఓటర్స్ డే సందర్భంగా కొత్తగా ఓటర్ కార్డు పొందిన యువ ఓటర్లకు , విభిన్న ప్రతిభావంతులకు, వయో వృద్ధా ఓటర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించి జాతీయ ఓటర్స్ డే కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయాలన్నారు.

వలసలు నివారించండి ఉపాధి పనులు కల్పించండి

ప్రజాశక్తి - మద్దికెర

మండలలో వ్యవసాయ పనులు లేక కూలీలు వలసపోతున్నారని, వలసల నివారణకు ప్రభుత్వం అధికారులు నిర్దిష్టమైన చర్య తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ ఎంబి.రంగస్వామి మంగళవారం డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు పెరవలి గ్రామంలో సచివాలయం ముందు ఉపాధి కల్పించాలని ధర్నా నిర్వహించిన అనంతరం సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. రంగస్వామి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో గత నెల రోజులుగా తీవ్రంగా వలసలు కొనసాగుతున్నాయని, కేవలం వ్యవసాయ కూలీలు కాకుండా చిన్న సన్నకారు రైతులు పెద్ద ఎత్తున వలసలు పోతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి చూపడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. హంద్రీనీవా కాలువకు సరైన నీటి యాజమాన్య పద్ధతులు లేనందువలన పంటలు కూడా సరైన సమయంలో నీళ్లు అందక సరైన వ్యవసాయ పనులు లేక కూలీలు చాలా ఇబ్బందులకు గురవుతూ చాలా ఆవేదనతో గ్రామాలు వదిలి వెళుతున్నారని, ఇప్పటికే మండలం నుండి గుంటూరు, బెంగళూరు, హైదరాబాద్, బొంబాయి లాంటి ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. వలస వెళ్లిన ప్రజలకు సరైన వసతులు సదుపాయాలు లేక ఫుట్ పాత్‌ల పై జీవనం సాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితులకు కారణమైన ప్రభుత్వం కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. వలసలు నివారణకు ప్రభుత్వం స్పందించి అదనపు200 పని దినాలు కల్పించి రోజుకు రూ.600 వేతనం వచ్చేలా చట్టం చేయాలన్నారు. కరువు నేపథ్యంలో కేరళ ప్రభుత్వం తరహాలో 14 రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలని, కొత్త జాబ్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పని చేసిన పని దినాలకు 8 వారాల బిల్లులు పెండింగులో ఉన్నాయని, వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.

ఉపాధిపనులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి -తుగ్గలి : తుగ్గలి మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలో వలసలు నివారించి ఉపాధి పనులు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. మండల వ్యవసాయ కార్మిక సంఘం సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పనులు లేకపోవడంతో చాలామంది వ్యవసాయ కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని ఆయన తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి పనులు కల్పించకపోవడం వల్లే కూలీలు వలసలు వెళుతున్నారన్నారు. తక్షణమే అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పించే కూలీలకు కొత్త జాబ్ కార్డులను వెంటనే ఇవ్వాలని, పని దినాలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రంగరాజు, శ్రీనివాసులు, ప్రతాపు, దేవానంద్ ఓబులేసు, సూర్యనారాయణ పాల్గొన్నారు.



మద్దికెర సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నలుగురు సిఐలు బదిలీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లాలో పనిచేస్తున్న నలుగురు సీఐలను బదిలీ చేస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు దిశా పోలీస్ స్టేషన్‌లో ఉన్న రామలింగంను తాలూకా పోలీస్ స్టేషన్‌కు, కర్నూలు మూడో పట్టణ సిఐ కుంచర్ల శ్రీనివాసులను మంత్రాలయం పోలీస్ స్టేషన్‌కు, విఆర్‌లో ఉన్న యు.లక్ష్మయ్యను కర్నూలు దిశా పోలీస్ స్టేషన్‌కు, మంత్రాలయం సర్కిల్లో పనిచేస్తున్న వి.భాస్కర్ ను కర్నూలు విఆర్‌కు బదిలీ చేశారని తెలిపారు.

రైతు భరోసా కేంద్రాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నంద్యాల జిల్లాలో పలుచోట్ల విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించారని ఆర్‌విఇఒ తిరుమలేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ తనిఖీల్లో సబ్సిడీ విత్తనాలు నాణ్యత, పంపిణీ తీరు, రైతుల ఈ క్రాప్ బుకింగ్ పంట కొనుగోలు ఇన్సూరెన్స్ అందిన తీరు మొదలైన అంశాలను పరిశీలించామన్నారు. తనిఖీల్లో సిఐ కేశవరెడ్డి, శ్రీధర్, డిఇ గుణకర్ రెడ్డి, ఎఎఒ షణ్ముఖ గణేష్, ఎఫ్‌ఆర్ఒ ఖాన్, ఎజి సిద్దయ్య, ఎస్ఐ నగేష్, ఎఇ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



చింతలపల్లెలో తాగునీటి ట్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

జగన్ పాలన జనరంజకం : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన రంజకంగా పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్35 వ వార్డులోని 91వ సచివాలయం, ఉమామహేశ్వరమ్మ నగర్, అయ్యప్ప నగర్ లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ సాపురు మాధురి, నాయకులు సాపురు వీరయ్య, కార్పొరేటర్ అండ్ స్టాండింగ్ కమిటి మెంబర్లు సాన శ్రీనివాసులు, వైజా అరుణ, కార్పొరేటర్లు మిద్దె చిట్టెమ్మ, నారాయణ రెడ్డి, నాగ లక్ష్మీరెడ్డి, సంగాల సుదర్శన్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సిసెల్ శివ సందేపోగు, నాయకులు రంగప్ప, పెద్దన్న, మంచాల సుధాకర్ రెడ్డి, ఎఇలు దినేష్, నాగరాజు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాముడు, సచివాలయ సిబ్బంది, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చింతల పల్లెలో వీధిలో కుళాయిలు ప్రారంభం

పాణ్యం నియోజకవర్గ పరిధి ఓర్వకల్ మండలం చింతలపల్లె గ్రామంలో వీధి కోలాయిలను, మంచినీటి పైపు లైన్‌ను పాణ్యం ఎమ్మెల్యే టిటిడిపి ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. వీధి కోలాయిలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా నివారించ పడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఓర్వకల్ జడ్‌పిటిసి రంగనాథ్ గౌడ్, కల్లూరు జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి తిప్పన్న, సర్పంచ్ వెంకటరమణ, కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీది వేముల ప్రభాకర్ రెడ్డి, వెంకటస్వామి, గిడ్డయ్య, నాగన్న, నాయకులు, కార్యకర్తలు, సంభందిత అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగర శివారులలోని కర్నూలు రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక మాట్లాడుతూ బాలికల పట్ల వివక్ష చూపకుండా విద్యను అందించాలని కోరారు. బాలిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె పేర్కొన్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయకుండా విద్యను అందించాలని కోరారు. క్విజ్ పోటీల్లో నిర్వహించిన విద్యార్థినిలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎం.నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


సెయింట్ జోసెఫ్ పాఠశాలలో : చైల్డ్ హెల్ప్ లైన్ –1098 అధ్వర్యంలో కర్నూలు నగరం లో సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సభ్యులు సంజీవరెడ్డి, వెంకట రమణయ్య, ప్రభుత్వ పరిశీలనా వసతి గృహ పర్యవేక్షణ అధికారి ఉసేన్ బాష, జిల్లా ప్రొబిషన్ అధికారి సుదర్శన్ రెడ్డి, రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, చైల్డ్ లైన్ –1098 కోఆర్డినేటర్ సుంకన్న , స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, చైల్డ్ లైన్ స్టాఫ్ , విద్యార్థులు పాల్గొన్నారు.



అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యం స్వాదీనం

ప్రజాశక్తి -తుగ్గలి

మండలం పరిధిలోని దిగువ చెరువు తండాలో అక్రమంగా నిల్వ మించిన 94 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని కర్నూలు రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి బృందం మంగళవారం నిల్వ ఉంచిన బియ్యాన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని స్వాధీనం చేసుకొని జొన్నగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. దిగువ చెరువు తండా సమీపంలో బియ్యం నిల్వ ఉందన్న సమాచారం తెలుసుకున్న రంగంలోకి దిగి స్వాధీనం చేసుకున్నామన్నారు.





పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎంపీ తదితరులు

ఓటే వజ్రాయుధం

- జిల్లాలో 19.40 లక్షల మంది ఓటర్లు
- నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకుంటారు. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అధికారం కట్టబెడతారు. నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరు. తన ఓటు హక్కుతో శాసించగల శక్తి ఓటరుకు ఉంది. పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటు హక్కు ఓ వజ్రాయుధం. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే బ్రహ్మాస్త్రంతో శాసించగలిగే హక్కును భారత రాజ్యాంగం మనకు కల్పించింది. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు గాను ఏటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది..

భారత దేశంలో జనవరి 25కు ఒక ప్రత్యేకత ఉంది. ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దేశంలో ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. భారత ఎన్నికల సంఘం 1950లోనే ఏర్పడింది. కానీ 2011 నుంచే ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం దేశంలో ఎలక్షన్ కమిషన్ ఉండాలి. ఎన్నికల సంఘంలోని సభ్యులను భారత రాష్ట్రపతి నియమిస్తారు. యువత రాజకీయ కార్యకలాపాల్లో నిమగ్నం అయ్యేలా చూడాలనేది జాతీయ ఓటర్ల దినోత్సవం లక్ష్యం. ఇందుకు ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి, వారిపేరుతో ఓటు నమోదు చేయాలి. జనవరి 25న కొత్త ఓటర్లకు ఎన్నికల ఫోటో



గుర్తింపు కార్డును అందజేస్తారు.

వివిధ దరఖాస్తులకు పత్రాలు ఇలా..

కొత్త ఓటు నమోదుతో పాటు సరవణలకు ఎన్నికల సంఘం అవకాశం ఇస్తుంది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓల నుంచి దరఖాస్తులు తీసుకోవచ్చు. లేదా అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫారం-6 : కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునే వారు ఫారం-6 తీసుకోవాలి. ఫారాన్ని నింపి రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు లేదా నివాస చిరునామా ధ్రువపత్రాలను బీఎల్వోలకు అందించాలి.

ఫారం-7 : ఓటరు జాబితాలో పేర్ల తొలిగింపునకు ఫారం-7 పూర్తి చేయాలి. బీఎల్వోలు సమగ్ర విచారణ తర్వాత పేర్లు తొలిగిస్తారు.

ఫారం-8 : పేరు, పుట్టిన తేదీల్లో తప్పులు ఉంటే సవరించేందుకు ఫారం-8 నింపాలి. సవరించాల్సిన పేరుకు సంబంధించిన డిక్లరేషన్, పదో తరగతి మెమో, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఏదో ఒక గుర్తింపుకార్డు జత చేయాలి.

ఫారం-8ఏ : ఓటరు చిరునామా సవరణకు ఫారం-8ఏ నింపాలి. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారినప్పుడు పూర్వ చిరునామాకు సంబంధించిన గుర్తింపుకార్డు జిరాక్స్, ప్రస్తుత చిరునామా ధ్రువపత్రాన్ని జత చేయాలి.

ఫారం-6ఏ : ఎన్నారైలు ఫారం-6ఏ నింపాలి. అందుకు వారు నివసిస్తున్న దేశాల్లో సిటిజన్ మెంబర్‌షిప్ లేదని అక్కడి అంబాసిడర్‌తో డిక్లరేషన్ పత్రం జత చేయాల్సి ఉంటుంది.

జిల్లా ఓటర్లు 3.53 లక్షలు

జిల్లాలో మొత్తం 13.53 లక్షల మంది ఓటర్లు ఉన్నాయి. అందులో అధికంగా మహిళా ఓటర్లు 50.50 శాతం ఉండగా పురుష ఓటర్లు 49.47 శాతం ఉన్నారు. ఈ ఏడాది జనవరి 1 నాటికి సవరించిన ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో సాధారణ ఓటర్లు 13,51,120 మంది ఉన్నారు. వారిలో 6,67,127 మంది పురుష ఓటర్లు, 6,83,709 మంది మహిళా ఓటర్లు, 284 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం 2,803 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా వారిలో 2,750 మంది పురుషులు, 53 మంది మహిళలు ఉన్నారు. మొత్తంగా జిల్లాలో 13,53,923 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 6,69,877 మంది పురుష ఓటర్లు, 6,83,762 మంది మహిళా ఓటర్లు, 284 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా నంద్యాల నియోజకవర్గంలో 2,60,195 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా శ్రీశైలం నియోజకవర్గంలో 1,93,682 మంది ఓటర్లు ఉన్నారు.

నియోజకవర్గాల వారీగా ఓటర్లు ఇలా..

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
ఆళ్లగడ్డ	1,12,590	1,14,056	17	2,26,663
శ్రీశైలం	95,776	97,861	45	1,93,682
నందికొట్కూరు	1,04,478	1,06486	12	2,10,976
నంద్యాల	1,27,176	1,32,924	95	2,60,195
బనగానపల్లె	1,18,924	1,20,626	34	2,39,584
డోన్	1,10,933	1,11,809	81	2,22,823

బాలికల విద్యను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ - ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

బాలికల విద్యను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, బాలికలు, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ అన్నారు. మంగళవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నంద్యాలలోని ఆర్ఏఆర్ఎస్ వైయస్సార్ సెంటినీరియల్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామున్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు, బాలికలకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. మహిళల్లో, బాలికల్లో రక్తహీనతను అరికట్టేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛన సంస్థలు, ఆయా శాఖలో సమన్వయంతో రక్తహీనతను రూపుమాపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడపిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సిఎం ప్రవేశపెట్టిన నవరత్నాల్లో అధిక శాతం మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు స్థానిక సంస్థల్లోనే కాక ఉద్యోగ అవకాశాల్లో కూడా 50 శాతం మహిళలు ఉండాలని సీఎం ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. అనంతరం చిన్నారులు, బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకటుకున్నాయి. కార్యక్రమంలో ఎన్‌జి ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ రామకృష్ణారావు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఆస్పత్రి సూపరిండెంట్ ప్రసాద్, జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చింతామణి, ఐసిడిఎస్ జిల్లా అధికారి శారద, అర్బన్,రూరల్ సిడిపిఓలు, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు. **డోన్ :** బాలికలను ఉన్నత స్థాయిలో ఎదగనిద్దామని హెచ్ఎం పద్మావతమ్మ అన్నారు. పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (మిగతా 6లో..)



పాములపాడు : విద్యార్థినిలకు బహుమతులను ప్రధానం చేస్తున్న సూపర్వైజర్, ఉపాధ్యాయులు

ఎరువుల దుకాణాలపై విస్తృత దాడులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ రెవిన్యూ పోలీసులు మంగళవారం ఆకస్మిక దాడులు చేశారు. ఐదు బృందాలుగా పట్టణంలో వివిధ ఎరువుల దుకాణాలకు వెళ్లి తనిఖీలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఎరువుల దుకాణాల డీలర్లు యూరియాను బ్లాక్‌లో అధిక రేట్లకు అమ్ముతున్నట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి రావడంతో స్పందించిన కలెక్టర్ జెసి ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ పోలీస్ అధికారులతో తనిఖీల టీంలను ఏర్పాటు చేసి షాపులను, ఎరువుల గోదాములను సందర్శించి రికార్డులను, ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులు సరిగ్గా లేకపోవడంతో ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేయాలని బృందం సభ్యులు దుకాణాల డీలర్లను ఆదేశించారు. రిపోర్టును జెసికి సమర్పించారు. నంద్యాల ఏడిఏ రాజశేఖర్, ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, డోన్ ఏడిఏ, బీసీఎల్ ల్యాబ్ ఏడిఏ సుధాకర్ జేడీ ఆఫీస్ టెక్నికల్ అసిస్టెంట్ వ్యవసాయ అధికారులు హరిప్రియ తదితరులు ఉన్నారు. **ఆత్మకూర్ :** మండలంలోని రసాయన, ఎరువుల దుకాణాలను వ్యవసాయ నందికొట్కూరు సహాయ సంచాలకులు విజయ్


పరిశీలిస్తున్న అధికారులు

శేఖర్, మండల వ్యవసాయ అధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఏడిఏ విజయ్ శేఖర్ మాట్లాడుతూ ఎరువులను ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎరు వులను ఇ-పాస్ ద్వారా మాత్రమే క్రయవిక్రయాలు జరపాలని తెలిపారు. స్టాకు రిజిస్టర్లను, బిల్లు బుక్కులను సక్రమముగా నిర్వహించాలని, బిల్లులపై రైతుల సంతకాలు తీసుకోవాలని తెలి పారు. అందు బాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఫామ్ ఓ లో పొందుపరిచిన ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపారు. **అవుకు :** అవుకు మండలంలోని ఎరువుల దుకా ణాలను ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రాంమోహన్ రెడ్డి, మండల వ్యసాయాధికారి ప్రసాద రావు తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను పరిశీలించారు.

ఫేస్ యాప్ రద్దు చేయాలి

- అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి : సిఐటియు
- ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పేస్ యాప్ రద్దు చేసి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీసం అమలు చేయాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సీనియర్ జిల్లా కార్యదర్శి నిర్మల, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ప్రాజెక్టు కార్యదర్శి సునీతలు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలో భాగంగా మంగళవారం నంద్యాలలోని ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ప్రాజెక్టు అధ్యక్షురాలు నాగరాణి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే మార్చిలో చలో విజయవాడ, ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి వర్కర్లు సిద్ధం కావాలన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చెయ్యాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలన్నారు. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని, 2017 నుండి పెండింగ్ టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వాలన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని కోరారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్లో రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలన్నారు. (మిగతా 6లో..)


నంద్యాల : సూపరిండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన జూపాడుబంగ్లా మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండ్లెం గ్రామానికి చెందిన రైతు తోలక బాల గోవిందరెడ్డి (27)కి మూడు ఎకరాల పొలముంది. దీనికి తోడు మరో 18 ఎకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేశారు. సాగు నిమిత్తం రూ.15 లక్షలు అప్పులు చేశారు. పంటకు తెగుళ్ల ఆశించడం, ధర లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోయారు. రుణదాతల నుంచి అప్పులు కట్టాలని ఒత్తిడి పెరగడం, అప్పులు తీరే దారి కనిపించకపోవడంతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. యువరైతుకు ఇంకా పెళ్లి కాలేదు. కుటుంబానికి ఆధారంగా ఉన్న ఎదిగిన కొడుకు అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

చెస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల

ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా మంగళవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో కర్నూలు, నంద్యాల జిల్లాల స్థాయి ఓపెన్ చెస్ చాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, జిల్లా క్రీడాధికారి నరసింహ రాజు, రామకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ వాణి పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చెస్ పోటీలు నిర్వహణతో క్రీడాకారులలో నిరంతరం సాధన చేయడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. జిల్లా క్రీడా అధికారి మాట్లాడుతూ క్రమశిక్షణ, ఏకాగ్రతతో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఇమామ్ హుస్సేన్, సుజాత, క్రీడాకారులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని బీరవోలు గ్రామంలో వెలసిన చౌడేశ్వరి దేవస్థానంలో, పెద్దమ్మ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి నాయకుడు తూగ శేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే పెద్దమ్మ, చౌడమ్మ స్వామి మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు జిల్లెల్ల రాజశేఖర్ రెడ్డి, రామతీర్థం మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.


చౌడేశ్వరి దేవస్థానంలో పూజలు నిర్వహించేందుకు వెళుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

26న కార్మిక, కర్షక, ర్యాలీ, సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలో ఈ నెల 26న కార్మిక, కర్షక ట్రాక్టర్ ర్యాలీ, సభను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోరారు. మంగళవారం నంద్యాలలోని టి.నరసింహయ్య భవన్లో నిర్వహించిన సమావేశంలో సిఐటియు, ఐఎఫ్టియు, ఏఐటీయూసీ, ఏపీ రైతు సంఘం, రైతు కూలీ సంఘాల జిల్లా నాయకులు తోట ముద్దులు, యేసు రత్నం, మహమ్మద్ రసూల్, ఎ.రాజశేఖర్, టి రామచంద్రుడు మాట్లాడారు.



కేంద్ర ప్రభుత్వం వెంటనే పంటల మద్దతు ధరపై చట్టం చేయాలన్నారు. సమగ్ర పంటల బీమా వర్తింపజేయాలని, వ్యవసాయ విద్యుత్ మోటార్ల వద్ద మీటర్లు బిగించే విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. గత ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతాంగాన్ని ఆత్మహత్యల బారి నుండి రక్షించేందుకు వ్యవసాయం కోసం చేసిన అప్పులను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 26న నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి మున్సిపల్ ఆఫీసు వరకు ట్రాక్టర్ ర్యాలీ, సభ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని రైతులు, కూలీలు, కార్మికులందరూ రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రఫీ, రత్నమయ్య, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** నంద్యాల నగరంలో ఈ నెల 26న జరిగే ట్రాక్టర్ల ర్యాలీలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, జిల్లా సెక్రెటరీ సభ్యుడు ఫకీర్ సాహెబ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో రైతు వ్యవసాయ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో వ్యకాసం జిల్లా నాయకుడు ఓబులేసు, వేణుగోపాల్, రైతు సంఘం జిల్లా నాయకుడు టి.రామకృష్ణ, లింగస్వామి, శివ, రాముడు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్ :** సిఐటియు డివిజన్ అధ్యక్షులు సుబ్బయ్య ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఈ నెల 26న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లను రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు విడుదల చేశారు. రైతులు వికె.మద్దిలేటి, సాలన్న, పూలరాజు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మంగళవారం మండలంలోని పోతులపాడు గ్రామంలో సర్పంచి నిర్మలమ్మ, వైసిపి నాయకుడు పల్లె శివానందరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాల బుక్ లెట్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మంజుల వాణి, తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఏవో కృష్ణారెడ్డి, ఆర్ డబ్ల్యు ఏఈ నాగేంద్రబాబు , హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, పంచాయతీరాజ్ఈ ఏఈ బషీర్, తుడిచెర్ల సర్పంచ్ బాలమద్దిలేటి, వైసిపి నాయకులు మాధవరం దేవ సహాయం, జంగాల పెద్దన్న, కర్ణాకర్ రెడ్డి, ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి నాయకుడు బాల వెంకట రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, ఎంపిటిసి హరనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, శివ, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


పోతులపాడు గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

ఆలయాలు, కళ్యాణ మండపాలకు మంత్రి భూమి పూజ

ప్రజాశక్తి - బేతంచెర్ల

పట్టణంలోని శ్రీ చెన్నకేశవ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో విఘ్నేశ్వర, వేణుగోపాల స్వామి, మాధవ స్వామి ఆలయాలతో పాటు కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. ముందుగా వెంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి, చెన్నకేశవ స్వామి దర్శనానంతరం మంత్రి వేద పండితులు కళ్యాణ చక్రవర్తి, జ్వాలా చక్రవర్తుల ఆధ్వర్యంలో మంత్రి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుండా జగన్మోహన్, సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు.


పూజలు చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

అంతకుముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు సూర్య బల్లాని గుప్త, ఆర్యవైశ్య ప్రముఖులు మంత్రిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ గ్రానైట్ అండ్ స్టోన్ ఇండస్ట్రీస్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమలు నెలకొల్పిన స్థలాలను సబ్ డివిజన్‌లు చేసుకోవాలని అధికారుల నుండి నోటీసులు అందాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పెనుఆర్థిక భారం పడుతుందని సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు.


పూజలు నిర్వహిస్తున్న తహశీల్దార్ వెంకట శివ, వైసిపి నాయకులు

ఆలమూరులో ఘనంగా పార్వేట ఉత్సవాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆలమూరు గ్రామంలో మంగళవారం అహోబిలంలక్ష్మీ నరసింహ స్వామి పార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామం నుంచి ఉత్సవ పల్లకి రుద్రవరం మండలం ఆలమూరు గ్రామ సమీపంలోకి రాగానే తాసిల్దార్ వెంకట శివ, గ్రామ సర్పంచ్ పాణ్యం లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ నాగలక్ష్మి, కార్యదర్శి పాములేటి, వీఆర్వో ఓబులేసు, వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్, సూలం ప్రభాకర్, హరి, నాగేంద్ర ఓబుళపతి, పలువురు అధికారులు, నాయకులు మంగళ వాయిద్యాలతో ఆహ్వానించారు. అనంతరం గ్రామంలోని తెలుపుపై కొలువైన లక్ష్మీ నరసింహ స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

26 నుండి ప్లాస్టిక్ బ్యాగులు, కవర్లు నిషేధం

- మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి

నంద్యాల కలెక్టరేట్ : ఈ నెల 26 నుండి ప్లాస్టిక్ బ్యాగ్‌లు, కవర్లు నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మునిసిపల్ టౌన్ హాల్‌లో మర్చంట్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, టాస్క్ ఫోర్స్ టీమ్ సిబ్బందితో ప్లాస్టిక్ బ్యాన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు వాడడం వలన కలిగే ఇబ్బందులను, అనారోగ్య పరిస్థితులను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ వెంకట దాసు, హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

చీకట్లో ఎస్‌సి కాలనీ

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం మండలం బలపనూరు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో అధిక లోడు వినియోగించిన వినియోగదారుల ఇళ్లకు కరెంట్ సరఫరా నిలిపివేయడంతో మంగళవారం కాలనీ ప్రజలు చీకట్లో అవస్థలు పడ్డారు. పాత బకాయిలు చెల్లించాలని ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇలా సరఫరా నిలిపి వేయడం అన్యాయమని ప్రజలు వాపోతున్నారు. కానీ విద్యుత్ అధికారులు మాత్రం తాము గత మూడు రోజుల నుండి బిల్లులు చెల్లించాలని తెలియజేశామని, పై అధికారుల ఆదేశాల మేరకే సప్లయ్ నిలిపి వేశామని చెబుతున్నారు. ఏదేమైనా రాత్రి సమయాల్లో కరెంట్ తీసివేయడంతో పెద్దలు, వృద్ధులు, చిన్నారులు దోమలతో గడపాల్సి వచ్చింది.



ఆత్మీయ విందులో మాజీ ఎమ్మెల్యే భూమా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలోని 42వ వార్డుకు చెందిన సీనియర్ టిడిపి నాయకులు జయరామిరెడ్డి మంగళవారం నిర్వహించిన జంబులా పరమేశ్వరి దేవి పూజా కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన స్వీకరించారు.

పశు సంపదను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - పాములపాడు

రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని వేంపెంట పశువైద్యాధికారి భాస్కర్ కోరారు. మంగళవారం ఇస్కాల గ్రామంలో పశు వైద్య కేంద్రం పరిధిలో జంతు సంరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పశువుల పట్ల వచ్చే వ్యాధులు, పశువుల నుండి పొందే సంపదపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో 15 దూడలకు నట్టల నివారణ మందులు, 24 పాడి పశువులకు చికిత్స, చూడి పరీక్షలు నిర్వహించి మినరల్ మిక్చర్, కాల్షియం టానిక్‌లు పంపిణీ చేశారు. 13 ఎద్దులకు, ఆవులకు చికిత్స చేశారు. గొర్రెలు, మేకల మందలను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇంటాస్ కంపెనీ ప్రతినిధి నరసింహ రావు, స్మైలిస్ కంపెనీ ప్రతినిధి లక్ష్మణ రావు, పశు వైద్య సిబ్బంది తిరుపతమ్మ, అనిమల్ హస్బెండ్రీ సహాయకులు మనీష్, ప్రసన్న, రమణ పాల్గొన్నారు.

అమ్మవారి శాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - బేతంచర్ల

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి (అమ్మవారి శాల) ఆలయానికి వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సూర్య బల్లాని గుప్తా పది వేల రూపాయలు విలువచేసే కుర్చీలను మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుండా గోపాల్ మోహన్ రావు, రాజేంద్ర, వాసవి క్లబ్ మెంబర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండలంలోని వెంకటాపురం గ్రామంలో దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కందుల మల్లీశ్వరి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెంకటాపురం గ్రామంలో జరుగుతున్న ఫాగింగ్, శానిటేషన్, పారిశుధ్య కార్యక్రమాలను సర్పంచ్ పరిశీలించారు. ప్రజలు నివాస పరిసరాలతో పాటు కూడళ్లలో స్థలాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఫేస్ యాప్ రద్దు చేయాలి



ఆళ్లగడ్డలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

(5వ పేజీ తరువాయి..) అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని కోరారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని, సర్వీసులో ఉండి చనిపోతే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. భీమా అమలు చెయ్యాలని, ర్యాలీలు, సభలను నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 1ని వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్బన్ సిడిపిఓ కార్యాలయ సూపరిండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు సారమ్మ, కొండమ్మ, రాజేశ్వరితోపాటు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, కార్యదర్శి రమేష్, అంగన్వాడీ వర్కర్ యూనియన్ ఆళ్లగడ్డ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి మాట్లాడారు. అనంతరం ఐసిడిఎస్ అధికారినికి వినతిపత్రం సమర్పించారు. ప్రాజెక్టు కమిటీ నాయకురాలు బాల తిమ్మమ్మ, పెద్దక్క, వేనమ్మ, నరసమ్మ, గౌసియా, బద్రున్ ప్రాజెక్టు కమిటీ అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్ :** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు డివిజన్ అధ్యక్షులు జివి సుబ్బయ్య, అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. యూనియన్ అధ్యక్షురాలు రోజా రమణి, సరళ, శశికళ, హేమలత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా పటేల్ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా ఐసిడిఎస్ కార్యాలయానికి చేరుకొని ధర్నా చేశారు. ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి.మదార్ బీ, గౌరవాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, ప్రాజెక్టు కార్యదర్శి శివలక్ష్మి, సిఐటియు టౌన్ అధ్యక్షులు ఆర్ బసు, కెవిపిఎస్ జిల్లా నాయకులు రంగస్వామి, మహిళా సంఘం నాయకురాలు మౌలాబీ, అంగన్వాడీలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ధర్నా చేసి సూపర్వైజర్లకు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు మంజుల, హరిత, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, అంగన్వాడి కార్యకర్తలు తులసమ్మ, రమణమ్మ, వెంకట లచ్చుమ్మ, శ్రీదేవి, రాజమ్మ, ప్రమీలమ్మ, ప్రియాంక, విజయలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వాములు, సిఐటియు పట్టణ నాయకులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



నందికొట్కూరులో మాట్లాడుతున్న నాయకులు



ఆత్మకూరులో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

అన్నా క్యాంటీన్లను తొలగించడం దుర్మార్గం

- టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

పేద ప్రజలకు ఉపయోగపడే అన్నా క్యాంటీన్‌లను తొలగించడం చాలా దుర్మార్గమని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి విమర్శించారు. మంగళవారం డోన్ మండలంలోని గుమ్మకొండ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మూడేళ్లలో 7 సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజల నుండి 20,000 కోట్లు దండుకుందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో టిడిపిని గెలిపించుకోవాలని, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, నాయకులు హరి శంకర్, రంగారెడ్డి, చిన్న రంగారెడ్డి, సుగాలి నాయుడు, రవి కుమార్, తలారి సుంకన్న ,కిందింటి లింగన్న ,హనుమప్ప నాయుడు, ఎల్ఐసి శ్రీరాములు, రామాంజనేయులు, జిలేబి ధను, ప్రతాప్, చంద్రుడు, వినయ్ చౌదరి, కనపకుంట మైసూర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుమ్మకొండ గ్రామంలో ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం

విశాఖ ఉక్కు పరిరక్షణకు ప్రాణ త్యాగనికైనా సిద్ధమే : సిపిఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ప్రధాని మోడీ విరమించుకోవాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్యలు హెచ్చరించారు. మంగళవారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేశారు. ముఖ్య అతిధులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి, కార్యదర్శి ఎం.రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు హాజరై మాట్లాడారు. ఈ నెల 30న విశాఖలో భారీగా లక్ష మందితో కార్మికుల గర్జన జరుగుతున్నట్లు పేర్కొన్నారు. సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసనలు దీక్షలు చేపట్టినట్లు వివరించారు. నాయకులు ప్రసాద్, ప్రతాప్, యేసేపు, కొత్తపల్లి నాయకులు వెంకట శివుడు, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-డోన్

మండలంలోని వలసల గ్రామానికి రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో వలసల గ్రామస్తులతో కలిసి నిరసన చేపట్టారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలసల గ్రామానికి గత టిడిపి హయాంలో 2018లో రోడ్డు మంజూరయ్యిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేశారని తెలిపారు. వలసల గ్రామంలో 3 వార్డుల్లో టిడిపి గెలిచిందనే ఉద్దేశ్యంతో అధికార పార్టీ నాయకులు కక్షపూరితంగా రోడ్డు పనిని నిలిపివేశారని అన్నారు. తక్షణమే వలసల గ్రామానికి రోడ్డు వేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, నియోజకవర్గ బిసి సెల్ కమిటీ సభ్యులు వలసల సుధాకర్, తెలుగు యువత కమిటీ ఉపాధ్యక్షులు వలసల రవి, ఉప్పరి రామాంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, టి.వెంకట రమణ, వంజ సత్యమయ్య, గణ మద్దయ్య, బండారు రంగముని, ఐ టిడిపి వినయ్ చౌదరి, ఎస్.రామచంద్రుడు, బిసి శ్రీనివాసులు, ఖాజా, రంగస్వామి, హరీష్, నాగేష్, మల్లేష్, కిట్టు, పెద్ద నాయుడు, జింక రమేష్, ఈశ్వరయ్య, లక్ష్మన్న, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు



మాట్లాడుతున్న కంచర్ల లింగారెడ్డి

27 నుండి ఇదేం కర్మ కార్యక్రమం

బండి ఆత్మకూర్ : టిడిపి జాతీయ కార్యదర్శి యువనేత నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రకు మద్దతుగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 27 నుండి ఇదేం కర్మ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలుగు యువత శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు మల్లేశ్వర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి, మండల కార్యదర్శి నందిపాటి నరసింహారెడ్డిలు తెలిపారు. మంగళవారం బండి ఆత్మకూరులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో శ్రీశైలం నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరెడ్డి సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, కంచర్ల లింగారెడ్డి, మైనార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి డి సిద్దయ్య, టిడిపి సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలం : శ్రీశైలం దేవస్థానం అందిస్తున్న నిత్య అన్నదాన పథకానికి మంగళవారం పంజాబ్‌కు చెందిన హరియా గిల్ రూ.51 వేలు విరాళంగా అందజేశారు. దాత ముందుగా కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఆ తర్వాత విరాళం దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్నకు అందజేశారు. దాతకు శేష వస్త్రాలు, ప్రసాదాలను, సంబంధిత పత్రాలను అధికారులు అందజేశారు.

ఆర్‌బికెలను వినియోగించుకోవాలి

పాణ్యం : ఆర్‌బికెలను రైతులు వినియోగించుకోవాలని డిడి ఇఒ గుణకర్ రెడ్డి, ఎఫ్ఆర్ అలీఖాన్‌లు తెలిపారు. మంగళవారం మండలంలోని బలపనూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని వారు ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రిజిస్టర్‌లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జయప్రకాష్ రెడ్డి, సహాయ అధికారి వినయ్, ఎంపిఇఒ భవాని పాల్గొన్నారు.

బాలికలకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్థానిక సెవెన్ హిల్స్ హాస్పిటల్ కాంపౌండ్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మారుతి కుమార్ ఆర్థిక సహకారంతో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా టైక్వాండో కరాటేలో కోచ్ అబ్దుల్ మజీద్ శిక్షణలో జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన శివాని, జననిలకు సైకిళ్లను బహుమతిగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష , టైక్వాండో కరాటే కోచ్ అబ్దుల్ మజీద్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.



సైకిల్ పంపిణీ చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సెవెన్ హిల్స్ అధినేత మారుతి

శ్రీశైలంలో మంత్రాలయం ఎమ్మెల్యే

శ్రీశైలం : శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా స్వామి అమ్మ వార్లని దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు వీరు చేరుకోగా ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న, వేద పండితులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు సాంప్రదాయపద్ధంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనం పేద పండితులు పలకగా, శేష వస్త్రాలు, ప్రసాదలను దేవస్థానం అధికారులు అందజేశారు.

పాము కాటుతో లారీ డ్రైవర్ మృతి

ప్యాపిలి : ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కిరణ్ (28) పాము కాటుకు గురై సోమవారం రాత్రి మృతి చెందాడు. ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటు వేసింది. అతన్ని హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏవి.భాస్కర్ రెడ్డి, టి.శివరాం, ఉపాధ్యక్షులు బి.లక్ష్మన్నలు కిరణ్ అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు. అలాగే లారీ యజమాని ముగ్గుపొడి లక్ష్మీనారాయణ, మోటార్ వర్కర్స్ యూనియన్ కమిటీ మెంబర్ మాధవరం నాగరాజు, కొచ్చేరువు డ్రైవర్ కొట్టాల శ్రీనివాసులు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు అధిక సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

చాగలమర్రి : మండల మహిళా సమాఖ్య, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, డిఆర్‌డిఎ, సీడాప్‌ల ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కియా, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, డిఆర్‌డిఏ, సీడాప్‌ల ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 50 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా 19 మందిని ఎంపిక చేసినట్లు వెలుగు ఏపీఎం నాగమ్మ తెలిపారు. వెలుగు సీసీలు నాగరాజు, రమేష్,మస్తానమ్మ దిల్షాద్, షాహిదా, కియా హెచ్‌ఆర్ వినోద్, ఏపీ ఎస్ఎస్డిసి కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రెడ్డి, ప్లేస్మెంట్ అధికారి సుబ్బన్న, డిఆర్డిఏ సీడాప్ డైరెక్ట్ ప్లేస్మెంట్ అధికారి అన్సర్ భాష, జాబ్స్ కోఆర్డినేటర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించాలి

జూపాడుబంగ్లా : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులంతా ఏకమై ప్రభుత్వాలపై ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ నందికొట్కూరు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కె.శివ, డక్క కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జుపాడుబంగ్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం మండల పాఠశాల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఆంజనేయులు, కార్యదర్శిగా కార్యదర్శి ఫైరోజ్, ఉపాధ్యక్షులు పవన్ , రవి , రామ్, సహాయ కార్యదర్శులుగా నవీన్ , జలీల్, రాజు, గర్ల్స్ కమిటీ కన్వీనర్‌గా జ్యోతి, ప్రియ, కో కన్వీనర్లుగా గంగోత్రి, ఫర్జానా బేగంతో పాటు మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్, హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులకు బెయిల్ మంజూరు

నందికొట్కూరు : పగిడ్యాల మండలంలోని ప్రాతకోట గ్రామానికి చెందిన మండల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, అతని సోదరుడు పలుచాని జనార్ధన్ రెడ్డిలను రెండు రోజుల క్రితం ముచ్చుమర్రి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. వారికి మంగళవారం బెయిల్ మంజూరు అయింది. నందికొట్కూర్ స్థానిక ఉపకారాగారము కార్యాలయం సబ్ జైల్ నుండి బయటికి వచ్చిన టిడిపి నాయకులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలవేసి, స్వాగతం పలికారు.

బాలికల విద్యను ప్రోత్సహించాలి

(5వ పేజీ తరువాయి..) బాలికా దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** బాలురతో పాటు బాలికలు సమానంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని సిడిపిఓ తేజేశ్వరి, మండల వైద్యాధికారి అంజలి తెలిపారు. కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి, కస్తూరిబా పాఠశాల ఇన్‌చార్జి హుసేన్‌బీ, జిఎంఎస్‌కె జగదీశ్వరి, అంగన్ వాడీ కార్యకర్తలు, కస్తూరిబా సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిహెచ్‌సి సూపర్వైజర్ యోగేశ్వరయ్య, సరళ, కవిత పలు అంశాలపై అవగాహన కల్పించారు. పిడీ శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. **పాములపాడు :** భారతదేశం అభివృద్ధికి బాలికల విద్య ఎంతో ముఖ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలీదేవి అన్నారు. పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, ప్రభావతి, పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం గోపాల్, ఫిజికల్ డైరెక్టర్ దేవానంద్, ఉపాధ్యాయులు రాజీవ్ గాంధీ మహిళ పోలీసు సుమిత్ర అంగన్వాడి టీచర్లు శివలక్ష్మి, రవణమ్మ బాయి, స్వాతి బాలికలు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాల కస్తూరిబా పాఠశాలలో జెడ్పిటిసి పుల్యాల దివ్య, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి పాల్గొని మాట్లాడారు. ఎంఇఒ సుభాన్, ఇఒఆర్‌డి పుల్లయ్య, కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, ఎపిఎం శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ జరీన, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న , గ్రామ పెద్ద సత్యానారాయణరెడ్డి పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** స్థానిక కస్తూరిబా పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగేశ్వరి, విజయ్ కుమారి, దేవమ్మ, కోమలిలు పాల్గొని మాట్లాడారు. విద్యార్థినిలకు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం శ్యామల తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక, ఐసిడిఎస్ సంయుక్తంగా జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.స్వర్ణలతాదేవి, అధ్యాపకురాలు డాక్టర్ జె.వసుంధరమ్మ మాట్లాడారు. ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బడే సాహెబ్, అధ్యాపకులు, ఐసిడిఎస్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సుంకన్న అధ్యక్షతన బాలికా దినోత్సవం నిర్వహించారు. **సంజామల :** బాలికల సంరక్షణ బాధ్యత అందరిదని అంగనవాడి సూపర్వైజర్ శాంతమ్మ, కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలేఖ అన్నారు. పాఠశాల బాలికలు ర్యాలీ నిర్వహించారు. **అవుకు :** బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ హెగ్డే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఇఒ శ్రీధర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ సుంకమ్మ, హెల్త్ సూపర్వైజర్ కమాల్ సాహెబ్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు, రాజశేఖర్‌లు మాట్లాడారు. **సిరివెళ్ల :** మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేస్తున్నామని అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వసుంధర తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాల ప్రాంగణంలో బాల్య వివాహల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజేశ్వరి, వెంకట్ సుబ్బమ్మ, సుభద్ర, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** మండలంలోని జంగంపాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల జాతీయ దినోత్సవం జరుపుకున్నారు.



చాగలమర్రిలో...



ఆత్మకూరులో...



శిరివెళ్లలో...



పగిడ్యాలలో...

ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలో ఫిబ్రవరి 27, 28, మార్చి 1వ తేదీలలో జరగబోయే ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం డోన్ పట్టణంలోని ఎన్‌జివో కార్యాలయంలో జిల్లా కార్యదర్శి నిరంజన్ అధ్యక్షతన ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సుధా విద్యాసంస్థల అధినేత సుదర్శన్, యువజన సంఘం మాజీ నాయకులు వలసల రామకృష్ణ, ఎంఇఒ ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నరసింహులు మాట్లాడారు. నిరంతరం విద్యార్థుల పక్షాన నిలబడుతూ దేశంలోనే ముందుండి పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. సంఘం జిల్లా మూడవ మహాసభ డోన్ పట్టణంలో నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. జిల్లా మహాసభ జయప్రదానికి ప్రతి ఒక్కరు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, విశ్వనా, సునీల్, యువజన నాయకులు నటి హరిప్రసాద్, హబీబ్, మహిళా మండలి నాయకురాలు షమీం బేగం తదితరులు పాల్గొన్నారు.



జగనన్న గృహాలకు రూ. 5 లక్షలు కేటాయించాలి : సిపిఎం

ఆత్మకూర్ : రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న గృహ వసతి పథకానికి ప్రతి అర్హుడికి రూ. 5 లక్షలు కేటాయించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, నాయకులు ఎన్.స్వాములు, ఏ. సురేంద్ర, డి. రామ్ నాయక్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని చక్రం హోటల్ వెనుక, దుద్యాల రోడ్, మైనార్టీ కాలనీలలో సిపిఎం పట్టణ కమిటీ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రూ. 5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్లస్టలాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు.

26న కవాతు అద్భుతంగా నిర్వహించాలి : ఎస్‌పి

నంద్యాల కలెక్టరేట్ : గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిర్వహించే పోలీస్ కవాతుకు సంబంధించి రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. ఆర్ఐ సుధాకర్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. గురువారం నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్.రమణ, ఏఆర్ అదనపు ఎస్పీ చంద్రబాబు, ఏఆర్ డిఎస్‌పి సంకురయ్య, ఆర్ఐ పోతల రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

చాగలమర్రి : చాగలమర్రికి చెందిన క్రీడాకారులు బాష, సర్దార్ బాషాలు జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు దాదాపీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాగలమర్రికి చెందిన క్రీడాకారులు ఈనెల 4 నుంచి 6 వరకు కృష్ణా జిల్లా. గన్నవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరచి నంద్యాల జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపారన్నారు. వీరి ప్రతిభను గుర్తించిన సెలక్టర్లు జాతీయస్థాయికి ఎంపిక చేశారన్నారు. వీరు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు తమిళనాడులోని తిరుచ్చిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ఆడనున్నారన్నారు. చాగలమర్రికి చెందిన దాత ముల్లా షబ్బీర్ అహ్మద్ రూ. 10వేల సాయాన్ని క్రీడాకారులకు మంగళవారం అందజేశారు. జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి చాగలమర్రికి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

ఇళ్ల నిర్మాణాల్లో లక్ష్యం పూర్తి చేయాలి : కలెక్టర్

నంద్యాల కలెక్టరేట్ : జగనన్న లేఅవుట్లలో నిర్మించనున్న ఇళ్ల నిర్మాణాల్లో వేగాన్ని పెంచి ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ హౌసింగ్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ఇళ్ల నిర్మాణాల ప్రగతి, ఉపాధి కూలీల పెంపు, 6వ విడత జగనన్నతోడు తదితర అంశాలపై మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం లేకుండా ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శేషుబాబు, డిఆర్డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ డిఈలు, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

మధుమణి నర్సింగ్ హోమ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

నంద్యాల : పుట్టుకతో నుండి ముక్కు ద్వారా గాలి పీల్చుకోలేక ఇబ్బంది పడుతున్న మూడున్నర సంవత్సరాల పవన్ కుమార్ రెడ్డికి మధుమని నర్సింగహోమ్‌లో అరుదైన శస్త్రచికిత్స చేసినట్లు మంగళవారం డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కుకు గొంతుకు మధ్యలో ఉన్న ద్వారం పుట్టుకతో మూసుకుపోతే ఆ జబ్బును కొయానల్ అట్రీషియా అంటారన్నారు. అనంతపురం జిల్లా నారపల్లికు చెందిన పవన్ కుమార్ రెడ్డి తమ దగ్గరికి రాగానే అన్ని పరీక్షలు చేసి ఈ ఆపరేషన్ చేశామన్నారు. ఈ క్లిష్టమైన ఆపరేషన్కు సున్నితమైన మత్తుమందును డాక్టర్ జి.రవి కృష్ణ ఇచ్చారని తెలిపారు.

వాలంటీర్ పోస్టుకు దరఖాస్తు

పగిడ్యాల : మండలంలోని లక్ష్మాపురం సచివాలయం-1 పరిధిలో ఒక వాలంటీర్ పోస్టు ఖాళీ ఏర్పడిందని ఎంపిడిఒ వెంకటరమణ మంగళవారం తెలిపారు. అన్ రిజర్వుడు పురుష అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని, ఈ నెల 25వ తేదిలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పేద క్రీడాకారులను దాతలు ప్రోత్సహించాలి

ఆత్మకూర్ : ప్రభుత్వాలు పేద క్రీడాకారుల కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల సలాం బాషా అన్నారు. ఇటీవలే పట్టణానికి చెందిన ఎన్.రవి రాష్ట్రస్థాయి సాఫ్టబాల్ క్రీడల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఒరిస్సా వెళ్ళడానికి ఆర్థిక పరిస్థితి బాగా లేదని తోటి క్రీడాకారులు ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాకు తెలపగా వెంటనే ఆకుల సలాం బాషా క్రీడాకారుడికి రూ.5 వేలు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ వైస్ చైర్మన్ మొమిన్ యూసుఫ్, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు వెంకటేశ్వర గౌడ్, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా నూతన విగ్రహ ప్రతిష్టాపన

రుద్రవరం : రుద్రవరంలోని కాశీ విశ్వేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి హాజరయ్యారు. వారు వేద పండితులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సుధాకర రెడ్డి, రామిరెడ్డి, సోలావేటి లక్ష్మీనారాయణ, నూకల కృష్ణమూర్తి, దేవగుడి జాకీర్ హుస్సేన్, ఏరువా కృష్ణమూర్తి, బైరి సోదరులు శంకర్, బ్రహ్మం, పలువురు నాయకులు పాల్గొన్నారు. **అవుకు :** అవుకు పట్టణంలోని మార్కెట్ వీధిలో ఉన్న సీతారామ లక్ష్మణ హనుమత్ విగ్రహ, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాయి. వేద పండితులు దుబ్బాక రామకష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు విగ్రహ గ్రామోత్సవం, 26న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బొగ్గరపు రామాంజనేయులు, బొగ్గరపు పద్మనాభం, బొగ్గరపు చంద్రశేఖర్ భక్తులు పాల్గొన్నారు.